17వ వసంతంలోకి
# సూర్య
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
శుక్రవారం 12 జనవరి 2024
పేజీలు : 12

## గర్భిణీలకు, బాలింతలకు, చిన్నారులకు తప్పనిసరిగా పౌష్టికాహారం అందించాలి

**అంగన్వాడీ కేంద్రాలను అధికారులు పర్యవేక్షణ చేయాలి : మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(జనవరి,11): జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అవసరమైన పౌష్టి కాహారం సరిగ్గా అందేలా అవసరమైన చర్యలు తీసు కోవాలని ఈ విషయంలో అది ,కారులు ఎప్పటికప్పుడు తని ఖీలు నిర్వహించి ఎలాంటి ఇబ్బం దులు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత ఉందని మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం అన్నారు. మిగతా 3లో

# 'అభివృద్ధి'కి అడ్డుకట్ట.!

- కొత్త ప్రభుత్వం కొలువుదీరిన నేల రోజుల్లోనే...
- ఆ నాలుగు మున్సిపాలిటీలకు షాక్.!
- మహేశ్వరం నియోజకవర్గంపై కాంగ్రెస్ ప్రభుత్వం కక్షసాదింపు.!
- గత ప్రభుత్వం మంజూరు చేసిన రూ.150 కోట్ల ఎస్డీఎఫ్ ఫండ్స్ నిలిపివేత
- అర్థాంతరంగా నిలిచిన డ్రైనేజీ, రోడ్లు, ఇతర నిర్మాణ పనులు
- ప్రశ్నార్థకంగా మీర్పేట్, బడంగ్పేట్ కార్పొరేషన్ల అభివృద్ధి
- అదేదారిలో జల్పల్లి, తుక్కుగూడ మున్సిపాలిటీలు కూడా...
- ఆందోళనలో కుల సంఘాల భవన నిర్మాణాలు
- ఇదేం పద్ధతో అర్థం కాలేదంటున్న స్థానిక ఎమ్మెల్యే సబితారెడ్డి



### ఇదేం పద్ధతో అర్థం కావట్లేదు



బీఆర్ఎస్ పాలనలో.. అప్పటి సీఎం కేసీఆర్ను ఒప్పించి నియో జకవర్గం అభి వృద్ధి కోసం నిధులు మంజూరు చేయించాం. వార్డుల వారిగా చేపట్టాల్సిన పనులను గుర్తించి అంచనాలు కూడా రూ పొందించి... శంకుస్థాపనలు చేశాం. కానీ అనివార్య కారణాల వల్ల ఎన్నికలు రావడంతో ఆగిన పనులను ప్రారంభించి పూర్తి చేద్దామనుకునేలోపే... ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆ నిధులను నిలిపివేయడం ఆశ్చార్యానికి గురిచేసింది. ప్రభుత్వం నిర్ణయంతో మీర్పేట్, బడంగ్పేట్, జల్పల్లి, తుక్కుగూడ అభివృదికి ఆటంకగా మారుతోంది. ఉన్న నిధులను నిలిపివేసి కొత్తగా ఒక ఎమ్మెల్యేకు రూ. 10 కోట్ల చొప్పున ఫండ్స్ మంజూరు చేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉంది. నిలిపివేసిన నిధులను తక్షణమే మంజూరు చేయించాలి. ఇలాంటి కక్ష్యపూరిత ధోరణికి పోకుండా మహేశ్వరం నియోజక వర్గం అభివృద్ధికి సహకరించాలి. లేదంటే ప్రజల నుంచి వచ్చే వ్యతిరేకతను ప్రభుత్వమే మూటగట్టుకోవాల్సి వస్తుంది.

– సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే మహేశ్వరం

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్న్యూస్ (జనవరి 11) :

మాది ప్రజా పానల అంటూ పబ్లిసిటీ చేసుకుంటున్న ప్రభుత్వం ప్రజావసరాల కోసం కేటాయించిన నిధులను రద్దు చేసిన తీరు విస్తుపోయేలా చేస్తోంది. ఒక్క మహేశ్వరం నియోజక వర్గంలోనే దాదాపు రూ. 150 కోట్లకు పైగా నిధులను నిలిపివేసి అక్కడి కార్పొరేషన్లు, మున్సిపాలిటీ ప్రజలకు షాక్ ఇచ్చింది. ఈ రెండు కార్పొరేషన్లు, మరో రెండు మున్సిపాలిటీల అభివృద్ధి కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం స్పెషల్ డెవెలెప్మెంట్ ఫండ్ (ఎస్డీఎఫ్) రూ. 150 కోట్లకుపైగా నిధులు మంజూరు చేసి శంకుస్థాపనలు చూడా చేసింది. తీరా పనులు ప్రారంభించాల్సిన సమయంలో గతంలో కేటాయించిన నిధులను రద్దు చేస్తున్నట్లు ప్రస్తుత ప్రభుత్వం ప్రకటిస్తూ... అధికారుల చేత అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. అరకొర నిధుల తో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న ఈ మున్సిపాలిటీలు... ప్రస్తుత ప్రభుత్వ ప్రకటనతో మరింత వెనుకబడి పోయే ప్రమాదంలో పడ్డాయి. మిగతా 2లో

## సీఎం సొంత జిల్లాలో
# 2వేల ఎకరాల భూమి అన్యాక్రాంతం

- కర్ణాటక రైతులు దర్జాగా భూకబ్జా...
- జాయింట్ సర్వేకు బషీరాబాద్ జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి డిమాండ్
- జడ్పిలో నిధులు నిల్
- అసంపూర్తిగా అభివృద్ధి పనులు
- సీఎంను కలిసి గోడు వినిపించాలని చైర్ పర్సన్ సునీతారెడ్డి విజ్ఞప్తి
- వికారాబాద్,ఉమ్మాడి రంగారెడ్డి జిల్లాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తా :రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్
- జడ్పీ నిధులు వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యం:జడ్పీ చైర్ పర్సన్ సునీత మహేందర్ రెడ్డి

సాదాసీదాగా జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం





వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్న్యూస్ (జనవరి11):తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కొడంగల్ ఎమ్మెల్యే రేవంత్ రెడ్డి సొంత జిల్లా వికారాబాద్ లోని తాండూర్ కొడంగల్ నియోజకవర్గ సరిహద్దు గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర మిగులు భూమి దాదాపు రెండు వేల ఎకరాలు అన్యాక్రాంతం అయిందని బషీ రాబాద్ జడ్పిటిసి శ్రీనివాసరెడ్డి తెలంగాణ రాష్ట్ర శాసనసభపతి గడ్డం ప్రసాద్ దృష్టికి తెచ్చారు. వికారాబాద్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సునీత మహేందర్ రెడ్డి అధ్యక్షతన వికారాబాద్ జెడ్పి సర్వసభ్య సమావేశం మద్గుల్చిట్టంపల్లి దగ్గరలోని డిపిఆర్సి భవనంలో గురువారం జరిగింది. మిగతా 3లో

# పంచాయతీ పోరుకు బ్రేక్...!

- పార్లమెంట్ ఎన్నికల తర్వాతే..
- ఫిబ్రవరి 1వ తేదీతో ముగియనున్న పాలకవర్గాల గడువు
- రిజర్వేషన్ల మార్పుపై ప్రభుత్వానిదే తుది నిర్ణయం




మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 11) : ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న పంచా యతీ ఎన్నికలకు బ్రేక్ పడినట్లేనా అంటే.. అటు అధికారులు, ఇటు ప్రభుత్వం నుంచి అవుననే సమాధానమే వస్తోంది. బీసీ రిజర్వే షన్లు పెంచాలని కోరుతుండటం, పార్ల మెంటు ఎన్ని కలకు గడువు సమీపి స్తుండడం, నూతన ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలను వాయిదా వేసేందుకు చూస్తున్నట్లు తెలుస్తోంది. మిగతా 2లో

## లార్డ్స్ ఒలింపియాడ్ స్కూల్లో ఘనంగా సంక్రాంతి సంబరాలు

బాలాపూర్ మేజర్ న్యూస్(జనవరి 11);

బడంగ్ పేట్ లోని లార్డ్స్ ఒలింపియాడ్ స్కూల్లో సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్లో మిగతా 2లో



# అర్బన్ పార్కులను ప్రజల కోసం అందంగా తీర్చిదిద్దాం

▶▶ పట్టణ ప్రాంతాల్లో పార్కుల ఆవశ్యకత ఎంతో ఉంది ▶▶ అర్బన్ ఫారెస్ట్ పార్కును సందర్శించిన సబితా ఇంద్రారెడ్డి





జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి11): అర్బన్ పార్కులను ప్రజల కోసం అందంగా తీర్చిదిద్దామని,కాంక్రీట్ జంగల్ గా మారుతున్న పట్టణ ప్రాంతాల్లో పార్కుల అవశ్యకత ఎంతో ఉందని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. గురువారం నాడు జల్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసిన అర్బన్ ఫారెస్ట్ పార్కును సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ ఆడుకుంటున్న చిన్నారులతో మాట్లాడారు. సౌకర్యాలపై ఆరా తీశారు. మంత్రిగా ఉన్నప్పుడు దూర దృష్టితో పార్కుల్లో ఏర్పాటుచేసిన క్రీడా పరికరాలు, వాకింగ్ ట్రాక్ లాంటి వాటిని నేడు నిత్యం వందలాదిమంది ఉపయోగించుకుంటున్నారని అక్కడకు వచ్చిన వారు తెలిపారు. పచ్చని ఆహ్లాదకరమైన వాతావరణంలో చిన్న పెద్దలు సేదతీరటానికి ఎంతగానో ఉపయోగపడుతుందని,వారు సబితమ్మకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.రోజు రోజుకి రద్దీ పెరుగుతున్న దృష్ట్యా భవిష్యత్తులో మరింతగా పార్కును విస్తరించడానికి కృషి చేస్తానన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో అర్బన్ పార్కులను ప్రజల కోసం తీర్చిదిద్దినట్లు తెలిపారు. వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి వెంట మున్సిపల్ ఛైర్మన్ అబ్దుల్లా బిన్ అహ్మద్ సాది, నాయకులు యూసుఫ్ పటేల్,కౌన్సిలర్ శంషుద్దీన్,బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## ఈనెల 14న ఆర్కపల్లిలో మహిళలకు ముగ్గుల పోటీలు

**ఆర్కపల్లి, ఆశిరెడ్డిపల్లి, సమీప తాండాల మహిళలు, యువతులు పాల్గొని విజయవంతం చేయాలి : పోటీల నిర్వాహకులు దండు శ్రీనివాస్‌గౌడ్**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 11): సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఈనెల 14న మాడ్గుల మండలం ఆర్కపల్లి గ్రామంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిం చను న్నట్లు హిందు ధర్మపరిరక్షణ సమితి సభ్యులు, బిజెపి జిల్లా కార్యదర్శి దండు శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. తనతో పాటు హిందు ధర్మపరిరక్షణ సమితి సభ్యులు ఆకుతోట జగన్‌మోహన్‌గుప్త, జమలాపురం రాంకిషన్‌ల ఆధ్వర్యంలో స్థానిక కాశీవిశ్వేశ్వర వీరాంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో సాయంత్రం 5 గంటలకు ముగ్గుల పోటీలు ప్రారంభించడం జరుగుతుందని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ ఏర్పుల జంగయ్య, ఉపసర్పంచ్ యాచారం బిక్కుగౌడ్, ఎంపిటిసి సభ్యురాలు కల్లుజ్యోతి రాజశేఖర్‌రెడ్డిలతో పాటు పంచాయతి పాలకవర్గసభ్యులు , రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ అతిథులు హాజరవుతున్నట్లు దండు శ్రీనివాస్‌గౌడ్ వెల్లడించారు. ఈ మేరకు గురువారం ఆయన మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ ఈ నెల 14న నిర్వహించనున్న ముగ్గులపోటీల వివరాలు వెల్లడించారు. ముగ్గుల పోటీల విజేతలకు ప్రథమ, ద్వితీయ బహుమతులతో పాటు కన్సోలేషన్ బహుమతులు ఉంటాయని, ఈ అవకాశాన్ని ఆర్కపల్లి గ్రామంతో పాటు ఆశిరెడ్డిపల్లి, సమీప తాండాల మహిళలు, యువతీలు సద్వినియోగం చేసుకోవాలని దండు శ్రీనివాస్‌గౌడ్ కోరారు.

## పట్టణంలోని సింగల్ విండో కార్యాలయంలో ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయాలని వినతి



ఆమనగల్లు,మేజర్ న్యూస్ (జనవరి 11 )ఆమనగల్లు మున్సిపాలిటీలో ఆధార్ సెంటర్ లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ఆధార్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని కోరుతూ . గురువారం తహసిల్దార్ లలితను ఆమనగల్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్, సిబ్బంది పద్మాకర్ రెడ్డి.అల్లాజిగౌడ్. దేవేందర్ లు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో ఆధార్ సెంటర్ లేకపోవడం వల్ల విద్యార్థిని విద్యార్థులు రైతులు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ తో మాట్లాడి ఆమనగల్ ప్రాథమిక సహకార సంఘంలో ఆధార్ సెంటర్ కు అనుమతులు ఇప్పించాలని వారు ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు.

# ‘అభివృద్ధి’కి అడ్డుకట్ట!

**మొదటిపేజీ తరువాయి...** ప్రశ్నార్థకంగా ప్రజావసరాలు

గత జూన్ నెలలో మహేశ్వరం నియోజకవర్గానికి వచ్చిన సీఎం కేసీఆర్ ఈ నియోజకవర్గం అభివృద్ధికి ప్రత్యేకంగా భారీగా నిధులు కేటాయించి మంజూరు సైతం చేశారు. అయితే నవంబర్ నెలలోనే ఎన్నికల కోడ్ రావడంతో పనులు ప్రారంభించే ప్రక్రియకు కొంత బ్రేక్ పడింది. ఆ తరువాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం ఓటమి పాలైంది. కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. గత సీఎం కేసీఆర్ మంజూరు చేసిన నిధులను రద్దు చేస్తున్నట్లు ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని అధికార వర్గాలు ప్రకటించాయి. ఈ మేరకు గ్రౌండింగ్ దశలో ఉన్న పనులన్నీ నిలిపివేయాల్సిందిగా ఇటీవల జిల్లా కలెక్టర్ ఆయా మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఆయా మున్సిపాలిటీల్లో ప్రతిపాదించిన అభివృద్ధి పనుల భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది.

ఆందోళనలో కుల సంఘాల నాయకులు

మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని 66 గ్రామ పంచాయతీలకు (మహేశ్వరంలో 31, కందుకూరులో 35) 9.90 కోట్ల రూపాయలను తుమ్మలూరుకు దశాబ్ది కమ్యూనిటీ హాల్, రూ. 7కోట్లతో 33/11 కేవీ సబ్‌స్టేషన్‌ను మంజూరు చేస్తున్నట్లు అప్పటి సీఎం కేసీఆర్ ప్రకటించారు. సీఎం ప్రకటించిన రెండు రోజులకే మంత్రి ఆ సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన కూడా చేశారు. అయితే వీటికి మంజూరు చేసిన నిధులను కూడా నిలుపుదల చేసినట్లు తెలిసింది. కుల సంఘాల భవనాలకు స్థలాలు కేటాయించిన అప్పటి ప్రభుత్వం.. నిర్మాణాల కోసం రూ.10 కూడా మంజూరు చేసింది. అయితే ఆ నిధులను కూడా నిలిపివేసినట్లు ప్రకటించడంతో ఆయా కుల సంఘాల్లో ఆందోళన వ్యక్త చేస్తున్నాయి.

# పంచాయతీ పోరుకు బ్రేక్...!

**మొదటిపేజీ తరువాయి...** ఫిబ్రవరి 1తో ప్రస్తుత పంచాయతీల పాలకవర్గాల గడువు ముగియనుంది. పార్లమెంటు ఎన్నికల తర్వాతే గ్రామ పోరును చేపట్టాలని ప్రభు త్వం భావిస్తోంది. దీనిపై ప్రభుత్వానిదే తుది నిర్ణయమని అధికారులంటున్నారు. ★ రిజర్వేషన్లపై గ్రామస్థాయిలో.. బీసీలకు రిజర్వేషన్ల మార్పుపై ప్రభుత్వానిదే తుది నిర్ణయం ప్రస్తుతమున్న పంచాయతీరాజ్ చట్టం ప్రకారం పాత రిజర్వేషన్లు కొనసాగనున్నాయి. పదేళ్లపాటు అవే రిజర్వేషన్లు ఉంటాయని చట్టంలో గత ప్రభుత్వం పొందుపర్చింది. ఆ సమయంలో రిజర్వేషన్లు కొందరికి ఖేదం, మరికొందరికి మోదంగా మారాయి. రిజర్వేషన్ల మార్పుపై గ్రామస్థాయి నుంచి ఒత్తిడి వస్తే తప్ప మార్పే పరిస్థితి లేదు. ★ సంకట స్థితిలో సర్పంచులు.. పంచాయతీ పాలకవర్గాలకు గడువు సమీపిస్తుండటంతో రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచులు ఎమ్మెల్యేలు , మంత్రులను కలుస్తున్నారు. ఐదేళ్లలో తాము అప్పుల పాలై ఆస్తులు అమ్ముకున్నామని, బిల్లులు రాకపోవడంతో కొందరు ఆర్థిక ఇబ్బందులతో సతమత మవుతున్నామని చెప్తున్నారు. రాష్ట్రంలో అధికమంది సర్పంచులు బీఆర్ఎస్‌లో ఉండిపోయారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటంతో సర్పంచులు సంకట స్థితిలో ఉన్నారు. ఈ తరుణంలో పర్సన్ ఇన్‌చార్జ్‌కి అవకాశమిస్తారా అనేది ప్రశ్నార్థకంగా మారింది. గతంలో పలుమార్లు పర్సన్ ఇన్‌చార్జ్‌కి అవకాశమివ్వగా , కొన్ని సార్లు స్పెషల్ ఆఫీసర్లను నియమించారు. ప్రస్తుతమున్న రాజకీయ సమీకరణాల నేపథ్యంలో ప్రభుత్వం ఏం నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి. కాగా ఈ విషయమై మరికొన్ని రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశముందని తెలుస్తోంది. ★ఆర్నెల్లలోపే అవకాశం..! జీపీ పాలకవర్గాల గడువు ముగిసిన తర్వాత ఆరు నెలల్లోగా ఎన్నికలు నిర్వహించాలి. లేకపోతే ప్రస్తుతమున్న చట్టం ప్రకారం పంచాయతీలకు గ్రాంట్లు నిలిచిపోయే అవకాశముంది. పార్లమెంటు ఎన్నికలు మే చివరి వారం వరకు ముగుస్తాయి. గతంలో పంచాయతీ ఎన్నికల తర్వాతే పార్లమెంటు, స్థానిక సంస్థలు, (ఎంపీటీసీ, జడ్పీటీసీ), మున్సిపాలిటీ ఎన్నికలు నిర్వహించారు. కానీ ఈ దఫా సార్వత్రిక ఎన్నికలు ముగిసిన వెంటనే పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందని అధికారులు భావిస్తున్నారు.

## విద్యార్థులకు సంక్రాంతి ముగ్గుల పోటీలు



కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 11): మండలంలోని దాసర్లపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ తాండ్ర ఇందిరా దేవేందర్, సర్పంచ్ పొలమోని బాలమణి అశోక్ మాట్లాడుతూ... పోటీలతో విద్యార్థుల్లోని సృజనాత్మకత బయటపడుతుందన్నారు. సంక్రాంతి పండగ సందర్భంగా విద్యార్థులకు ముగ్గుల పోటీలతో పాటు సాంస్కృతిక పోటీలను నిర్వహించామన్నారు. విజేతలకు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు ఇందిర బహుమతులను అందజేశారు. ప్రధానోపాధ్యాయురాలు భార్గవి, ఉపాధ్యాయులు లత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## లార్డ్స్ ఒలింపియాడ్ స్కూల్లో ఘనంగా సంక్రాంతి సంబరాలు

**మొదటిపేజీ తరువాయి...** లార్డ్స్ ఒలింపియాడ్ పాఠశాల ప్రాంగణం గురువారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లులకు నిర్వహించిన ముగ్గుల పోటీలలో పాఠశాల ప్రాంగణమంతా గాలిపటాలతో రంగవల్లు లతో రంగుల మయం అయ్యింది జూనీ లార్డ్స్ చైర్మన్ సిద్దాల బీరప్ప అన్నారు, ఈ పోటీ ప్రపంచంలో అన్ని రంగాలలో రంగుల మయంగా రాణించవలసిన ఆవశ్యకత గురించి విద్యార్థులకు చక్కగా వివరించారు. లార్డ్స్ చైర్మన్ బైర్ల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... అతి చిన్న వయసులోనే విద్యార్థుల భారతీయ సంస్కృతి సాంప్రదాయాల విలువలు కలిగిన పౌరులుగా తీర్చిదిద్దే విధంగా శిక్షణ ఇవ్వడంలో విద్యార్థుల తల్లిదండ్రుల సహకారాన్ని లార్డ్స్ విద్యాసంస్థలు ఎప్పుడు ప్రోత్సహిస్తాయని అన్నారు. ఒలింపియాడ్ ప్రిన్సిపల్ బి శ్రీనివాసరెడ్డి విద్యార్థినీ విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్ సతీష్ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## చింతపట్ల గేటు వద్ద రోడ్డు ప్రమాదం

**ఇద్దరికి తీవ్ర గాయాలు**



యాచారం మేజర్ న్యూస్ ( జనవరి 11): మండల పరిధిలో చింతపట్ల గేటు సమీపంలో తక్కళ్లపల్లి తండా హనుమాన్ టెంపుల్ దగ్గర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. గురువారం అనంతరం రాత్రి 7 గంటలకు నంది వనపర్తి గ్రామానికి చెందిన మల్లెపల్లి ప్రభాకర్. ఈశ్వర్ మాల్ నుండి యాచారం వైపు వస్తుండగా రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. వీరిద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఒకరికి కాలు విరిగినట్టు తెలిసింది. వీరిద్దరిని ఉస్మానియా ఆసుపత్రి తరలించారు. రోడ్లపై వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని వాహనదారులను గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# సీఎం సొంత జిల్లాలో 2వేల ఎకరాల భూమి అన్యాక్రాంతం

మొదటి పేజి తరువాయి... ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన జెడ్పి సమావేశంలో బషీరాబాద్ జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ రాష్ట్రం బషీరాబాద్ కొడంగల్ సరిహద్దు గ్రామాల్లో అన్యాక్రాంతమైన ప్రభుత్వ మిగులు భూమి విషయమై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ దృష్టికి తెచ్చారు. కొడంగల్, తాండూర్ నియోజకవర్గం దాదాపు 2000 ఎకరాల ప్రభుత్వ మిగులు భూమి అన్యాక్రాంతం అయిందని కర్ణాటక రాష్ట్రానికి చెందిన రైతులు దర్జాగా చేసుకొని సాగు చేసుకుంటున్నారని అన్నారు. కర్ణాటక తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని ఇరువురు ముఖ్యమంత్రులు అన్యాక్రాంతమైన భూముల విషయమే చర్చించి జాయింట్ సర్వే నిర్వహించి భూముల వివాదం తేల్చాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కొడంగల్ నియోజకవర్గ ఎమ్మెల్యే రేవంత్ రెడ్డి వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతిగా కీలక పదవుల్లో ఉన్న కారణంగా ఇద్దరి సొంత జిల్లాలో నే ప్రభుత్వ మిగులు భూమి అన్యక్రాంతమైనందును ఈ విషయంలో చొరవ తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. జాయింట్ సర్వే కారణంగా బషీరాబాద్, కొడంగల్ మండలాల ప్రజలకు లబ్ది జరుగుతుందని అన్నారు. ఈ విషయమై జాయింట్ సర్వే నిర్వహించడానికి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ హామీ ఇచ్చారు. విద్యుత్ ఏఈలు ఇతర సిబ్బంది అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని జెడ్పిటిసి మహిపాల్ ఆరోపించారు. రైతుల సమస్యలు పరిష్కరించకుండా ప్రైవేట్ వ్యక్తులకు కరెంటు స్తంభాలను విక్రయించి సమూచేసుకుంటున్నారని ఆరోపించారు. రైతులు ట్రాన్స్ఫార్మర్ల కోసం విద్యుత్ శాఖకు డీడీలు చెల్లించిన ఇప్పటివరకు ట్రాన్స్ఫార్మర్ల మంజూరు జరగలేదని అన్నారు. దాదాపు 1120 ట్రాన్స్ఫార్మర్ల దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని విద్యుత్ ఎస్ఈ జయరాజుకు తెలియజేశారు. ట్రాన్స్ఫార్మర్లు లైన్ ల మరమ్మత్తుల కోసం 70 కోట్లు అవసరం ఉంటుందని తెలియజేశారు. మర్పల్లి మండలం తుమ్మలపల్లి గ్రామంలో దాదాపు 500 ఎకరాల్లో అక్రమ లేఅవుట్లు జరుగుతున్నాయని జెడ్పిటిసి మధుకర్ ఆరోపించారు. ప్రభుత్వ భూమిని కబ్జా చేసుకుని విచ్చలవిడిగా లేఅవుట్లు చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయమై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీలో సర్పంచులు అభివృద్ధి పనులు చేపట్టిన పనులు పూర్తి చేసిన ఈ ఓఆర్డీలు ఎంబి రికార్డు చేసి చెక్కులు తమ వద్దనే పెట్టుకొని బిల్లులు చెల్లించకుండా సర్పంచులను ఇబ్బందుల గురి చేస్తున్నారని జడ్పిటిసి నాగిరెడ్డి ఆరోపించారు. ఈ నెల 31 వ తారీకు తో సర్పంచుల పదవీకాలం ముగుస్తుందని ఎంబిలు చెక్కులు వారి దగ్గర పెట్టుకొని సర్పంచ్లను ఇబ్బందుల గురి చేస్తే అభివృద్ధి పనుల నిధులు ఎలా డ్రా చేసుకోవాలని ప్రశ్నించారు. ఈ విషయమై చర్యలు తీసుకోవాలని కలెక్టర్కు విజ్ఞప్తి చేశారు. అదే విధంగా వ్యవసాయ శాఖ, ఆర్అండ్బి, పంచాయతీరాజ్ విభాగం సమీక్ష సమావేశంలో సభ్యులు పలు సమస్యలను ప్రస్తావించారు. సర్వసభ్య సమావేశంలో 6 శాఖల సమీక్షలు మాత్రమే నిర్వహించి మిగతా వాటిని మామ అనిపించారు. అనంతరం స్పీకర్, నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యేలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సర్వసభ్య సమావేశంలో పరిగి, తాండూర్ ఎమ్మెల్యేలు డాక్టర్ రామ్మోహన్ రెడ్డి, బుయ్యాని మనోహర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, జడ్పీ వైస్ చైర్మన్ విజయ్ కుమార్, జిల్లా పరిషత్ సీఈఓ జానకి రెడ్డి లతో పాటు జిల్లా అధికారులు, జడ్పిటిసిలు, ఎంపీపీలు పాల్గొన్నారు.



## వికారాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తా...

:రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న స్పీకర్ ప్రసాద్ కుమార్.

వికారాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని తెలంగాణా శాసన సభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాష్ట్ర ముఖ్యమంత్రి, సభాపతి జిల్లా వాసులు కావడంతో ప్రజలు ఎన్నో ఆశలతో ఎదురుచూస్తు న్నారని, ప్రజల అవసరాలను తమ దృష్టికి తీసుకువస్తే అభివృద్ధి దశకు వెళ్తామన్నారు. ప్రజల అవసరాలు జిల్లా అభివృద్ధికి అధికారుల పాత్ర ఎంతో ముఖ్యమని, అధికారులు అలసట తో ఉండకుండా సమన్వయంతో పని చేయాలని ఆయన సూచించారు. గత ప్రభుత్వంలో స్థానిక సంస్థల్లో చేపట్టిన మన ఊరు మనబడి కార్యక్రమంలో చేపట్టిన పనులకు చెల్లింపులు చేయకపోవడంతో ఇబ్బంది పడుతున్న సర్పంచులు, కాంట్రాక్టర్లు కష్టాలను తీర్చేందుకు కృషి చేస్తానని సభాపతి హామీ ఇచ్చారు. ఎన్ని నిధులు ఖర్చయినప్పటికీ విద్య, వైద్య రంగాలకు ప్రాముఖ్యత కల్పించాలని ఆయన అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అభయహస్తం కింద ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను కచ్చితంగా అమలు పరుస్తామని అదేవిధంగా ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలను నెరవేరుస్తామని ఆయన అన్నారు. జిల్లాలో పరిశ్రమలు నెలకొల్పినట్లైతే జిల్లాలో 2 లక్షల మంది నిరుద్యోగలకు ఉపాధి అవకాశాలు వస్తాయని ఆయన పేర్కొన్నారు. చేవెళ్ల ప్రాణహిత, పాలమూరు ఎత్తిపోతల ప్రాజెక్టులను పూర్తి చేసి దాని ద్వారా సాగునీరు, త్రాగునీరు అందిస్తామని సభాపతి అన్నారు. 200 కోట్ల నిధులతో అనంతగిరి గుట్ట లో ఈకో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తామని ఆయన తెలిపారు. గతంలో 225 కోట్లు మంజూరు చేయడం జరిగిందని, గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల 25 కోట్లు మాత్రమే ఖర్చు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. జిల్లాలోని కోటుపల్లి జుంటుపల్లి, సర్పంన్ పల్లి లతో పాటు ఇతర ప్రాజెక్టులను అభివృద్ధి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రాజెక్టుల అభివృద్ధితో పర్యాటక రంగం ద్వారా నిరుద్యోగ యువతకు ఎంతో ఉపాధి కల్పించిన వారమవుతామని ఆయన అన్నారు. కోటిపల్లి ప్రాజెక్టులో బోటింగ్ ఏర్పాటు వల్ల హైదరాబాద్ నుండి పర్యాటకుల సందర్శన భారీగా పెరిగిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. జిల్లా పరిషత్ భవన సముదాయ నిర్మాణానికి కావలసిన నిధులను రాష్ట్ర ముఖ్యమంత్రి చే మాట్లాడి మంజూరు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## జడ్పీ నిధులు వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యం

జడ్పీ చైర్ పర్సన్ సునీత మహేందర్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్పర్సన్ సునీతారెడ్డి.

జిల్లా పరిషత్ నిధులను వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పట్నం సునీత మహేందర్ రెడ్డి అన్నారు. 1980 సంవత్సరంలో అప్పట్లో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుంచి కీర్తిశేషులు మర్రి చెన్నారెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నారని ప్రస్తుతం జిల్లా నుంచి కొడంగల్ ఎమ్మెల్యే రేవంత్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి అయ్యారని, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ రాష్ట్ర శాసనసభాపతి అయ్యారని ఇద్దరు వ్యక్తులు కీలకమైన పదవుల్లో ఉన్నందున జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి నిధులు మంజూరు చేసే బాధ్యత తీసుకోవాలని సూచించారు. వికారాబాద్ జిల్లా పరిషత్ లో సాధారణ నిధులు జీరో బ్యాలెన్స్గా ఉన్నాయని జిల్లాలో అనేక అభివృద్ధి పనులు అసంపూర్తిగా ఉన్నాయని అన్నారు. వికారాబాద్ జిల్లా అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలవాలని జిల్లా పరిషత్ చైర్పర్సన్ సునీత మహేందర్ రెడ్డి సభ్యులకు విజ్ఞప్తి చేశారు. జిల్లాలో అధిక వర్షపాతం కారణంగా పంటలు దెబ్బతిన్నాయని ప్రభుత్వం వెంటనే రైతులకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ధరణి పోర్టల్ కారణంగా సమస్యలు తలెత్తయని రైతులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేసి జిల్లాకు సాగు తాగునీరు అందించాలని కోరారు.

పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో వికారాబాద్ జిల్లా వెనుకబడిందని ప్రత్యేక తరగతులు నిర్వహించి ఉత్తీర్ణత శాతాన్ని పెంచడానికి కృషి చేయాలని కోరారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వికారాబాద్ మెడికల్ కళాశాల తో పాటు బస్తీ దవఖానాల అభివృద్ధి తగిన సిబ్బందిని కల్పించడానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతగిరి రిజర్వ్ ఫారెస్ట్ లో వన్యప్రాణుల సంరక్షణకు చర్యలు చేపట్టాలని అన్నారు. జిల్లాలో అక్రమ ఇసుక, రేషన్ బియ్యం అక్రమ రవాణా జరుగకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రతి ఇంటికి ఇంకుడు గుంత ఉండేలా ప్రజల అవగాహన కల్పించాలని అన్నారు. అటవీ ప్రాంతంలో చెట్లను కాపాడడంతో పాటు వన్యప్రాణులకు రక్షణ కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆసుపత్రులకు సుదూర ప్రాంతాల నుండి ప్రజలు చికిత్స నిమిత్తం పెద్ద సంఖ్యలో వస్తున్నందున వైద్య విద్య మెరుగుపడే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. రోడ్ల నిర్మాణాలు నాణ్యత ప్రమాణాలు పాటించి చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. పదవ తరగతిలో మంచి ఫలితాలు వచ్చే దిశగా ప్రత్యేక తరగతులు నిర్వహించి విద్యార్థులను తీర్చిదిద్దాలని ఆమె సూచించారు.

# గర్భిణీలకు, బాలింతలకు, చిన్నారులకు తప్పనిసరిగా పౌష్టికాహారం అందించాలి

మొదటి పేజి తరువాయి ... గురువారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య, జిల్లా సంక్షేమాధికారి కృష్ణారెడ్డి, సంబంధిత శాఖ అధికారులతో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖపై ప్రత్యేకంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ... జిల్లా వ్యాప్తం గా ఉన్న అంగన్వాడీ కేంద్రాల్లో విద్యార్థులు, గర్భిణులు, బాలింతలకు ప్రభుత్వం నుంచి వచ్చే పౌష్టికాహారాన్ని తప్పకుండా అందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే జిల్లా వ్యాప్తంగా మహిళా, శిశు సంక్షేమ శాఖ (ఐసీడీఎస్) ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలు తదితర అంశాలపై కలెక్టర్ గౌతమ్ అధికారులను పూర్తి వివరాలను అడిగి తెలుసుకొన్నారు. దీంతో పాటు జిల్లాలో డే కేర్ సెంటర్ల నిర్వహణ, సెక్టార్ల వారీగా వివరాలు, ఎక్కడైనా కొత్త అంగన్వాడీ కేంద్రాలు అవసరమున్నాయనే వివరాలను జిల్లా సంక్షేమాధికారి కృష్ణారెడ్డితో పాటు సంబంధిత సీడీపీవోలు, సూపర్వైజర్లను కలెక్టర్ వివరాలను తెలుసుకున్నారు. ఈ విషయంలో అంగన్వాడీ కేంద్రాలను ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని... ప్రతి ఒక్కరికీ అన్ని రకాల సదుపాయాలు అందించేలా చూడాల్సిన బాధ్యత అధికారులు, అంగన్వాడీ టీచర్లపై ఉందని కలెక్టర్ గౌతమ్ తెలిపారు. జిల్లాలో అంగన్వాడీ కేంద్రాలు ఎలా నడుస్తున్నాయి... ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారనే విషయాలను కలెక్టర్ ఆయా సూపర్వైజర్లను ప్రత్యేకంగా



అడిగారు. అంగన్వాడీ కేంద్రాల్లో నూనె, పప్పులు, పాలు, కోడిగుడ్లు తదితరాలు ఎంత స్టాక్ ఉంది...బరువు తక్కువ ఉన్న వారి వివరాలతో పాటు బాలామృతం అందచేస్తున్నారా? అనే వివరాలను అధికారుల ద్వారా కలెక్టర్ గౌతమ్ తెలుసుకున్నారు. ఈ విషయంలో అధికారులు చేపట్టాల్సిన చర్యల గురించి కలెక్టర్ సూచించారు. జిల్లాలో మోడల్ అంగన్వాడీ కేంద్రాలు ఇతర కేంద్రాలకు స్ఫూర్తిదాయకంగా ఉండాలని... అందుకు అవసరైమన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ గౌతమ్ సూచించారు. అలాగే ప్రతి అంగన్వాడీ కేంద్రాన్ని సూపర్వైజర్లు, సీడీపీవోలు ఎప్పటికప్పుడు అంగన్వాడీ కేంద్రాలకు క్షేత్రస్థాయిలో వెళ్ళి పరిశీలనలు, తనిఖీలు చేపట్టాలని అంగన్వాడీ టీచర్లు విధిగా తమ సమయపాలన పాటించాలని అదే విధంగా రిజిస్ట్రర్లు, ఆన్లైన్లో వివరాలను ఏ రోజుకారోజు నమోదు చేయాల్సిందిగా కలెక్టర్ గౌతమ్ సమీక్ష సమావేశంలో ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య, జిల్లా సంక్షేమ అధికారి (డీడబ్ల్యువో) కృష్ణారెడ్డి, జిల్లాలోని ఐసీడీఎస్ సీడీపీవోలు, సూపర్వైజర్లు, సంబంధిత శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

MISSING OF CERTIFICATE

I PUTNALU SARIKA D/o. P. Vigneshwar, aged about 28 yrs, Occ: staff nurse, R/o. H. No. 2-12, Athvelly Village, Medchal,Mandal, Medchal Malkojgiri District., I lost my original certificate ( i e) Nurse and Midwifery certificate at Sultan Bazar, Hyderabad I am unable to trace it and it is loss-beyond recovery. If any one found ,can send it to the above address

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ కోట్ల ప్రశాంతిమహేందర్‌రెడ్డి

## - షాబాద్ ఎంపీపీ కోట్ల ప్రశాంతిమహేందర్ రెడ్డి

షాబాద్, మేజర్ న్యూస్ (జనవరి 11) :సీజనల్ వ్యాదులపై అప్రమత్తంగా ఉండాలని ఎంపీపీ కోట్ల ప్రశాం తిమహేందర్ రెడ్డి అన్నారు. ఎట్లఎర్రవల్లి, నాగర్ కుంట గ్రామాల్లో విద్యుత్ సమస్యలు తలెతున్నాయని సర్పంచులు పీసరి అనితారెడ్డి, జయమ్మ సభ దృాఎష్టికి తీసుకువచ్చాడు. త్వరలోనే విద్యుత్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తామని ఎంపీపీ తెలిపారు. గురువారం షాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కోట్ల ప్రశాం తిమహేందర్రెడ్డి అధ్యక్షతన వైస్ ఎంపీపీ జడల లక్ష్మీరాజేందరౌడ్, పీఏసీఎస్ చైర్మన్ చల్లా శేఖర్రెడ్డి, సర్దార్నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింగ్రావ్, ఎంపిడివో అనురాధ, డిప్యూటీ తహసీల్దార్ మధు లతో కలిసి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కోట్ల ప్రశాం తిమ హేందర్రెడ్డి మాట్లాడుతూ... విద్యుత్ సమస్యలను త్వరలోనే పరిష్కరి స్తామన్నారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. అధికారులు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ తమ విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించకుండా ఉండాలన్నారు. పారిశుద్యంపై ప్రత్యేక దృాఎష్టి పెట్టాలని గ్రామపంచాయి తీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో వెంకటేశం, ఎంఈవో శంకర్రాథోడ్, ఎంపివో హన్మం త్రెడ్డి, వైద్యులు వరలక్ష్మీ, శ్రీనివాస్, స్రవంతి, ఏఈలు శ్రీదివ్య, నరేందర్, శారధ, సురేష్, ఏపీవో వీరాసింగ్, ఎంపీవొ నర్సింహులు, ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి, ఆయా గ్రామాల సర్పం చులు, ఎంపీటీసీలు పాల్గోన్నారు.

# యాచారం గురుకుల పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం

- 18న విధిగా తిరిగి పాఠశాలకు పంపాలి
- రాష్ట్రస్థాయి గురుకుల పోటీలో గెలుపొందిన విజేత
- శాలువాతో ఘనంగా సన్మానం




యాచారం మేజర్ న్యూస్ ( జనవరి 12)యాచారం మండల కేంద్రంగా కొనసాగుతున్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/జూనియర్ కళాశాల,శంషాబాద్ నందు విద్యార్థులకు సంక్రాంతి సెలవుల సందర్భంగా 11 జనవరి 2024న తల్లిదండ్రుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన తల్లిదండ్రులు తమ పిల్లల ప్రగతిని ఉపాధ్యాయులతో అడిగి తెలుసుకున్నారు. గురువారం అనంతరం ప్రిన్సిపల్ కూకుట్ల యాదయ్య మాట్లాడుతూ, తల్లిదండ్రులు తమ పిల్లలను 18 జనవరి 2024న తిరిగి పాఠశాలకు విధిగా పంపాలని సమావేశంలో మాట్లాడారు. 10 జనవరి 2024న జరిగిన రాష్ట్రస్థాయి గురుకుల పోటీలలో ఈ కళాశాలకు చెందిన ఎల్ హనొక్ స్పెల్బీ పోటీలో ప్రధమ బహుమతి సాధించి 10000 రూపాయల అవార్డును గెలుచుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా 9వ తరగతి విద్యార్థి కే రాకేష్ ఆర్ట్ విభాగంలో బెస్ట్ అవుట్ ఆఫ్ వేస్ట్ పోటీలో ప్రధమ బహుమతి సాధించి 10000 రూపాయల అవార్డును కైవసం చేసుకున్నట్లు తెలిపారు. తల్లిదండ్రుల సమావేశంలో విద్యార్థులను శాలువాతో ఘనంగా సన్మానించారు తల్లిదండ్రులు వారిని అభినందించడం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన సుమారు 300 మంది విద్యార్థి తల్లిదండ్రులు తమ పిల్లల ప్రగతి పట్ల సంతృాప్తి వ్యక్తం చేశారు. . . అదేవిధంగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు 13 జనవరి 2024 నుండి 16 జనవరి 2024 వరకు సంక్రాంతి సెలవులనీ, వారు విధిగా 17 జనవరి 2024న కళాశాలకు హాజరుకావాలని ప్రిన్సిపల్ ఆదేశాలు జారీ చేశారు.

# విద్యార్థుల మేథాశక్తిని పెంపొందించేందుకు సైన్స్‌ఫెయిర్

-వెల్నున్ ఆధ్వర్యంలో సైన్స్‌ఫెయిర్ -జిల్లాస్థాయిలో ఆదర్శ పాఠశాల విద్యార్థులకు ప్రథమ,ద్వితీయ బహుమతులు



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 11) ఃవిద్యార్థుల సృజ నాత్మకత, మేథశక్తిని పెంపొందించేందుకు సైన్స్‌ఫెయిర్ ఎంతగానో ఉపయోగపడుతుందని వెల్నున్ డైరెక్టర్ ఏ.కే జోషి, చేవెళ్ల ఆర్డీవో సాయిరాం అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల, కళాశాలలో వెల్నున్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సైన్స్‌ఫెయిర్, ఎడ్యుఫేర్ నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా వెల్నున్ డైరెక్టర్, చేవెళ్ల ఆర్డీవో హాజరై విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్‌ఫేర్‌ను సందర్శించి విద్యార్థులు తయారు చేసిన పరికరాల గురించి అడిగి తెలుసు కున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..... విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంచేందుకు సైన్స్‌ఫెయిర్ లాంటి ప్రదర్శనలు ఎంతగానో ఉపయో గపడుతాయన్నారు. ఆలోచనలు బిన్నంగా ఉంటే ఆవిష్కరణలు సైతం భిన్నంగా ఉంటాయని తెలిపారు. మనం అనుభవిస్తున్న విజ్ఞాన ఫలాలు ఎంతోమంది శాస్త్రవేత్తల కృషి, శ్రమ ఫలితామేనన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. అదేవిధంగా బాలికల ఉన్నత పాఠశాల, బాలుర ఉన్నత పాఠశాల, కేజీబీవీ, సత్యసాయి, పాఠశాలల విద్యార్థులు సైన్స్‌ఫెయిర్‌లో పాల్గొని పలు అంశాలపై పలు నమూనాలు తయారు చేసి ప్రదర్శించారు. జిల్లా స్థాయిలో నిర్వహించిన సైన్స్‌ఫెయిర్‌లో చేవెళ్ల మోడల్‌స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలకు గాయత్రికి మొదటి బహుమతి, ఆశ్విత ద్వితీయ బహుమతులు అందుకున్నారు. ఈకార్యక్రమంలో ఎంఈవో అక్బర్, చేవెళ్ల సర్పంచ్ బండారు శైలజాఆగిరెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ టేనావతి, వెల్నున్ జీఎం సురేఖ, ప్రాజెక్టు మేనేజర్ భద్రయ్య, మండల మహిళా అధ్యక్షురాలు దేవర సమతా, స్కూల్ కమిటీ చైర్మెన్ యాలాల మహేశ్వర్‌రెడ్డి, కేజీబీవీ ప్రిన్సిపాల్ శ్వేతారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.



# వడ్డే ఓబన్న ఘనంగా జయంతి వేడుకలు

- స్వాతంత్ర సమరయోధుడు
- ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సేనాధిపతి
- ఆయన వడ్డెర సంఘానికి చేసిన సేవలు మరువలేని
- వడ్డెర సంఘం నాయకులు వరికుప్పల సుధాకర్. డిఆర్ఓ సంగీత




యాచారం మేజర్ న్యూస్ ( జనవరి 11): మండల కేంద్రము లో ఓబన్న రంగారెడ్డి జిల్లా కార్యాలయంలో 217 వ జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి వూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గురువారం అనంతరం సంఘం నాయకులు మాట్లాడుతూ ఆయన స్వాతంత్ర సమరయోధుడు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సేన అధిపతిగా పనిచేశాడు. వడ్డెర జాతికి సంచార జాతుల ప్రజల కొరకు బ్రిటిష్ వారితో ఆయన చేసిన వీరోచిత పోరాటం గురించి కొనియాడారు. ఆయన ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని వాక్యానించారు. వడ్డెర కులస్తులు రికార్డితే గాని దొక్కాడని బడుగు బలహీన వర్గాలకు చెందిన వడ్డెరలను గుర్తించాలని కోరారు. గుట్టలల్లో క్వారీలలో రాళ్లు రప్పలు కొట్టుకుంటూ కుటుంబాన్ని జీవనం సాగిస్తున్నామన్నారు. ఆర్థికపరంగా విద్యాపరంగా రాజకీయపరంగా వెనుకబడి ఉన్న వడ్డెరలని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో . బీసీ సంక్షేమ శాఖ అధికారులు ఏవో నరసింహారావు. ముజాహిద్ ఖాన్. పైప్ రమేష్. దేరంగుల కృాఎష్ణ. వరికుప్పల వెంకటేష్. శ్రీశైలం. డి వెంకటరమణ .ఎల్లయ్య .పి విగ్నేష్. పి నరేష్. డి పాండు. జి రామకృాఎష్ణ. కె.వి కాంత్. గండికోట వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## దాతల సహకారం ఎంతో గొప్పది : ఎంఈఓ కృష్ణారెడ్డి



కొందుర్గు, మేజర్ న్యూస్ ( జనవరి 11 ) : దాతల సహకారం ఎంతో గొప్పదని మండల విద్యాధికారి కృష్ణారెడ్డి అన్నారు. గురువారం కొందుర్గు మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తరగతి గది గ్రంథాలయం ఏర్పాటు కోసం గ్రామానికి పెద్ది శ్రీనివాస్ గుప్త 12,500 రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చక్కటి చదువు చదివి పాఠశాలకు మంచి పేరు తీసుకరావాలని అన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాద్యాయులుపుష్ప, రాజు, తదితరులు పాల్గోన్నారు.

# నేడు మండలానికి ఎమ్మెల్యే రాక



మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 11) : నేడు మండలానికి ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి రానున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షుడు వింజమూరి రాంరెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అద్యక్షుడు ఎడ్మ నరేందర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని చీదేడ్, బోడకొండ, చెన్నారెడ్డి గూడ, ఆరుట్ల, తాళ్లపల్లి గూడ గ్రామాలలో వివిధ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమం, అనంతరం మండల పరిషత్ కార్యాలయంలోకళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొననున్నట్లు తెలిపారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు సకాలంలో హాజరు కావాలని వారు సూచించారు.

## ఎలాంటి అనుమతులు లేకుండా

# ధర్జాగా కొనసాగుతున్న వెంచర్ పనులు

- వికారాబాద్ మున్సిపల్ గుడుపల్లి, మద్గుల్ చిట్టంపల్లి గ్రామాల రెవెన్యూ పరిధిలో భారీ వెంచర్
- అటువైపు చూడని సంబంధిత మున్సిపల్ అధికారులు



వ్యవసాయ భూమిలో నిర్మించిన వెంచర్‌లో రోడ్డు నిరాణం

వికారాబాద్, మేజర్ న్యూస్ (జనవరి 11)ః వికారాబాద్ మున్సిపల్‌లోని గుడుపల్లి, మద్గుల్ చిట్టంపల్లి గ్రామాల రెవెన్యూ పరిధిలో భారీ ఎత్తున వెంచర్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఈ వెంచర్ పనులు గత కొంత కాలం నుండి నుండి పనులు కొనసాగిస్తున్నారు. సుమారు 50 ఎకరాలకు పైగా ఉన్న వెంచర్‌లో నిర్మాణ పనులు జోరుగా జరుగుతున్నాయి. గతంలో ఈ వెంచర్‌లో హిటాచీ, జేసీబీలతో పాటు భారీ వాహనాలతో వెంచర్‌లో గల ప్రధాన రోడ్డును నిర్మించారు. అదేవిధంగా అందులో విద్యుత్ స్థంబాలు కూడా ఏర్పాటు చేశారు. ఈ వెంచర్ నిర్మాణానికి ఎలాంటి అనుమతులు లేనప్పటకి దర్జాగా పనులు మాత్రం కొనసాగిస్తున్నారు. కనీసం వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా బదిలీ చేయకుండానే.. వ్యవసాయ భూమినే చదును చేస్తున్నారు. వికారాబాద్‌కు కూతవేటు దూరంలో అక్రమంగా కొనసాగుతున్న వెంచర్ నిర్మాణంపై సంబంధిత మున్సిపల్ అధికారులు స్పందించకపోవడం గమనార్హం. గత కొంత కాలం నుండి ఈ వెంచర్‌లో పనులు జరుగుతున్నప్పటికి ఇప్పటి వరకు మున్సిపల్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో వారిపై పలు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. మున్సిపల్ అధికారులకు చేతులు తడిపినందుకే వారు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.

## సర్వే నం. 439లోని వెంచర్లో

# ప్రహారీ నిర్మాణాన్ని తొలగించాలి

**జిల్లా పంచాయతీ అధికారికి గౌడవెల్లి ఉప సర్పంచ్ పిర్యాదు**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(జనవరి,11): మేడ్చల్ మండలం గౌడవెల్లి గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా వెంచర్లో నిర్మించిన ప్రహారీ గోడను తొలగించాలని గ్రామ ఉప సర్పంచ్ ఎ.పెంటమ్మ గురువారం పంచాయతీ వార్డు సభ్యులతో కలిసి జిల్లా పంచాయతీ అధికారి రమణ మూర్తికి ఫిర్యాదు చేశారు. గౌడవెల్లి రెవెన్యూ సర్వే నంబరు 439లో మకుట డెవలపర్స్ వారు గ్రామ పంచాయతీ అనుమతులతో వెంచర్ చేసి నిబంధనలకు విరుద్ధంగా చుట్టూ ప్రహారీ నిర్మాణం చేపట్టారని చెప్పారు. అక్కడ గేటెడ్ కమ్యూనిటీ పేరుతో డుబ్లెక్స్ విల్లాలు నిర్మించి విక్రయిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. ప్రహారీ నిర్మాణంపై పంచాయతీ కార్యదర్శికి ఫిర్యాదు చేయగా కాలయాపన చేస్తూ నిర్వాహకులకు సహకరిస్తున్నారని పంచాయతీ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై ఇటీవల కలెక్టరేట్లోని ప్రజవాణిలో ఫిర్యాదు చేశామన్నారు. సర్వే నంబరు 439లోని వెంచర్లో ప్రహారీ నిర్మాణాన్ని తొలగించాలని డీపీవో రమణ మూర్తిని కోరారు.

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తా...

- టియుటిఎఫ్ క్యాలండర్‌ను ఆవిష్కరించిన
- అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



క్యాలండర్‌ను ఆవిష్కరిస్తున్న అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్( జనవరి, 11): తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టియుటిఎఫ్) మేడ్చల్ జిల్లా నూతన సంవత్సర వాల్ క్యాలెండర్ ను మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) డి.విజయేందర్ రెడ్డి, సంఘం జిల్లా స్థాయి స్టిక్కర్ క్యాలెండర్ ను జిల్లా విద్యాధికారిణి ఐ.విజయ కుమారి, సంఘం రాష్ట్ర దైనందిని (డైరీ)నీ జిల్లా ట్రెజరీ ఇంచార్జీ అధికారి యాదగిరిల చేతుల మీదుగా జిల్లా పరిపాలనాధికారి కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ... బడుగు బలహీన వర్గాల పిల్లలు చదివే మన ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తానన్నారు.

ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి విజయ కుమారి మాట్లాడుతూ, పిల్లలు బాగా చదివే విధంగా తర్ఫీదునివ్వాలని కోరారు. పదవ తరగతి ఫలితాల్లో మన జిల్లాను ఉన్నత స్థాయిలో నిలబెట్టాలని కోరారు. అదే విధంగా జిల్లా ట్రెజరీ అధికారి యాదగిరి మాట్లాడుతూ, పెండింగ్ బిల్లులు ఏమైనా ఉంటే నా దృష్టికి తేవాలని, వాటిని వెంటనే పరిష్కరించి సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టి.యు.టి.ఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రామినేని వెంకటేశ్వర్లు(ఆర్.వి), ఊరెళ్ల విఠల్ తదితరులు పాల్గొన్నారు.

# ఒక లక్ష్యంతో ముందుకు సాగాలి

- విద్యతోనే అన్ని సాధించవచ్చు
- మహిళలు అన్ని రంగాల్లోను రాణించాలి
- కాంగ్రెస్ పార్టీ యువ నాయకురాలు నవ్య శ్రీ రోహిత్ మహారాజ్



బషీరాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 11)ః బషీరాబాద్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థినులకు మొదటి బహుమతి(5000), రెండవ బహుమతి (3500), మూడవ బహుమతి (1500) నగదు ప్రోత్సాహకాలను ఇవాళ ఉదయం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకురాలు మాజీ ఎమ్మెల్యే యం నారాయణ రావు మహరాజ్ గారి కోడలు శ్రీమతి నవ్య శ్రీ రోహిత్ మహరాజ్, అందించారు, ఇట్టి కార్యక్రమంలో నవ్య శ్రీ, మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండాలని విద్యార్థిని లకు పలు సూచనలు చేశారు, ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, టీచర్లు, స్థానిక ఎంపీటీసీ రేఖ ఠాకూర్, వార్డ్ మెంబెర్, రాజన్న,సిద్దార్థ, మాజీ ఎంపీటీసీ నరేష్ నాయకులు దన్ను, ఖాలీద్, రఘు, రాము నాయక్, వరప్రసాద్, సబయ్య, సుభాష్, హాజీర్ మహిళలు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# మూగ జీవుల పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

**జిల్లా పశు వైద్య, సంవర్ధక శాఖ అధికారి డాక్టర్: పి.శేఖర్**



అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న డా.పి.శేఖర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జనవరి,11):ప్రతి ఒక్కరు పశువుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా పశు వైద్య, సంవర్ధక శాఖ అధికారి డా.పి. శేఖర్ కోరారు.మేడ్చల్ మల్కాజగిరి జిల్లా పశు వైద్య, పశు సంవర్ధక శాఖ ఆద్వర్యంలో గురువారం జిల్లా కలెక్టరేట్ లో జంతు సంరక్షణ చట్టాలు, నియమాలు, నిబంధనలు గూర్చి జిల్లాలోని పశువైద్యాధి కారులకు, సహయ సంచాలకులకుశిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా పశు వైద్య, పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్: పి. శేఖర్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు పశువుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. మూగజీవుల పట్ల ప్రతి ఒక్కరు ప్రేమతో సానుభూతో వాటినిదగ్గర చేర్చి వాటికి కావలసిన నీటి వసతులు కల్పించడం వాటికి ఆహారం, నివాసం కల్పించాలని కోరారు.మూగ జీవులకు సరియైన ఆహారం అందించక పోవటం వల్ల అవి ఇతర జీవుల మీద దాడి చేసే అవకాశం ఉన్నందున వాటిపై దృష్టి పెట్టి జంతు సంరక్షణకు తగిన జాగ్రత్తలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో రోబిస్ వ్యాధి గురించిన లక్షణాలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వ్యాక్సినేషన్లు సమయానికి వేయించాల్సిన అవసరం పై అవగాహన కల్పించారు. అనిమల్ వెల్ఫేర్ బోర్డ్ మెంబర్ ఆచార్య, మూగ జీవుల రవాణాలో తీసుకోవలసిన రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ పైడా. దినేష్, పేట్ షాప్ రూల్స్ గురించి హరీష్ వివరించారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ డాక్టర్స్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో

# పిఆర్టియు కృషి

- ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి
- పిఆర్టియు క్యాలెండర్ ఆవిష్కరణ



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 11)ః ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరించడంలో పిఆర్టియు ఎనలేని కృషి చేస్తుందని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. గురువారం కుల్కచర్ల మండల పరిధిలోని బందవెల్కిచర్ల పాంబండ రామలింగశ్వర స్వామి ఆలయంలో పిఆర్టియు నూతన క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా గొప్పదని,తల్లి దండ్రుల తర్వాత పూజ్యనియ స్థానం ఉపాధ్యాయులదేనని కొనియాడారు.ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు.సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర,ప్రాముఖ్యతను తెలియజేస్తూ ఇంకా ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేసే దిశగా ప్రయత్నం చేయాలని ఉపాధ్యాయులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, బ్లాక్ టు అధ్యక్షుడు భరత్, మండల అధ్యక్షుడు అంజనేయులు, పిఆర్టియు మండల అధ్యక్షులు వెంకటేష్, గౌరవ అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, ప్రధానకార్యదర్శి బస్వరాజ్, మండల విద్యాధికారి అభీబ్ అహ్మద్, జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్నాథ్, రాష్ట్ర బాధ్యులు పరంధములు, పెంటయ్య, వేంకటేశ్, నర్సింలు, సతీష్, వెంకటయ్య, తవుర్య, దేవి, మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, నరసింహా రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, శేకర్, రాకేష్, శివ ప్రసాద్, శేకర్, దేవుల దస్తయ్య పాల్గొన్నారు.

# ట్రాక్టర్ బ్యాటరీ దొంగిలించిన వారిపై దోమ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు



దోమ, మేజర్ న్యూస్ (జనవరి 11)ః దోమ మండలం బ్రాహ్మణ పల్లి గ్రామానికి చెందిన రఘు రాం తను వ్యవసాయ పొలానికి ఉపయోగించే సొంత ట్రాక్టర్ నుండి రాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ట్రాక్టర్ బ్యాటరీ దొంగలించి, అద్దాలు పలు సామాన్లు ద్వాంసం చేశారు.దీనితో భాధితుడు రఘురామ్ బ్యాటరీ, పలు సామాగ్రినీ ద్వాసం చేసిన వారిని గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలనీ దోమ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశాడు.

## ఏకాగ్రతతో విద్యని అభ్యసించాలి : మాజీ ఎంపీపీ మర్రి నిరంజన్ రెడ్డి




ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్ (జనవరి 11): ఏకాగ్రతతో విద్యని అభ్యసించి ఉత్తమ ఫలితాలను సాధించాలని మాజీ ఎంపీపీ మర్రి నిరంజన్ రెడ్డి విద్యార్థులకు పిలుపునిచ్చారు. గురువారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని నాగంపల్లి రాయపోల్ దండుమైలారం తో పాటు ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలో ప్రభుత్వ బాలుర, బాలికల ప్రాథమికోన్నత పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులకు ఉచితంగా స్టడీమెటీరియల్స్ ను అందజేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మర్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులు ఉచిత స్టడీ మెటీరియల్స్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితేనే ఉత్తమ ఫలితాలు సాధించడం సులభమన్నారు. ఎంఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరంలాగా ఈ సంవత్సరం కూడా పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి మేధావులను ఆదర్శంగా తీసుకుని ఉన్నత విద్యను అభ్యసించాలని తెలిపారు. రాబోయే పదవ తరగతి వార్షిక పరీక్షల్లో 10/10 మార్కులు సాధించిన విద్యార్థులకు బంగారు పతకాలను ఇస్తున్ననారు . విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి సమాజ మార్పుకు దోహ దపడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగంపల్లి, రాయపోల్, దండు మైలారం గ్రామ సర్పంచులు లింగం, బలవంత రెడ్డి, మల్లీశ్వరి, ఇబ్ర హీంపట్నం మున్సిపల్ చైర్ పర్సన్ కప్పరి స్రవంతి చందు, కౌన్సిలర్ భాను బాబు, ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి, లావణ్య, నాయకులు బర్ల జగదీష్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, కట్ట శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పూర్తయిన ఉపాధి హామీ పనుల సామాజిక తనిఖీ



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జనవరి 11 )ఆమనగల్ మండలంలోని 13 గ్రామ పంచాయతీలలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులకు గాను సామాజిక తనిఖీ పూర్తయిందనీ ఆమనగల్లు మండల పరిషత్ అభివృావృద్ధి అధికారి ఫారూఖ్ హుస్సేన్ తెలిపారు. 13 గ్రామపంచాయతీలను కలుపుకొని 1- 4 - 2022 నుండి 31- 3 - 2023 వరకు ఉపాధి హామీలో కూలీలకు చెల్లించిన రూపాయలు చేసిన పనులకు గాను జనవరి 3 నుంచి 11వ తేదీ వరకు గ్రామాల్లో సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈనెల 11 గురువారం ఆమనగల్లు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి డిఆర్ డి ఎ పిడి ప్రభాకర్, ఏపీడి సక్రియ నాయక్, అబుడ్స్ మెన్ సునీత, ఏఆర్ఓ కొండయ్య ఎంపీడీవో ఫారుక్ హుస్సేన్ వివిధ గ్రామాల సర్పంచులు.ఎంపీటీసీ సభ్యులు .గ్రామ కార్యదర్శులు హాజరయ్యారు. సామాజిక తనిఖీలో నిర్వహించిన ఖర్చు వివరాలు మొత్తం తెలియజేశారు. ఇప్పటివరకు జరిగిన పనులకు గాను రూ.1,61, 81.177 కూలీలకు చెల్లించడం జరిగిందన్నారు. మెటీరియల్ కోసం రూ. 13,47,579 లను ఖర్చు చేసినట్లు సామాజిక తనిఖీలు తేలిందన్నారు. మొత్తం రూ. 1,75, 28,756లు ఖర్చు చేసినట్టు వారు చేసిన సామాజిక తనిఖీ లెక్కల్లో తేల్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ పి వెంకన్న, ఏపీవో మాధవరెడ్డి వివిధ గ్రామాల సర్పంచ్ లు కార్యదర్శులు టెక్నికల్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలి

### -చేవెళ్ల సీఐ లక్ష్మారెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 11) ఃయువత స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలని చేవెళ్ల సీఐ లక్ష్మారెడ్డి అన్నారు. ఏబీవీపీ చేవెళ్ల శాఖ ఆధ్వర్యంలో గురువారం కేవీఆర్ గ్రౌండ్‌లో రంగోళి కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీఐ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.... విద్యార్థులు స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకుని ఆయన ఆశయాల కోసం పని చేయాలని సూచించారు. దేశ భవిష్యత్తులో యువత పాత్ర ముందంజలో ఉండాలన్నారు. దేశ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. రంగోలి కార్యక్రమంలో గెలుపొందిన ఆయా పాఠశాలల విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో చేవెళ్ల నగర కార్యదర్శి మహిపాల్, నందిని, మహేష్, హరికృష్ణ, ప్రవీణ్, కార్తీక్, కిశోర్, విజయ్, విద్య తదితరులు ఉన్నారు.

## నారాయణ స్కూల్ లో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు





జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి11):రంగుల రంగవల్లుల భోగి మంటలు,పాల పొంగళ్ళు, వాటి చుట్టూ మహిళా ఉపాధ్యాయినులు నృత్యాలు చేస్తూ, కేరింతలతో నారాయణ స్కూల్ లో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. జల్ పల్లి, మీర్ పేట్ నారాయణ స్కూల్ లో సంక్రాంతి పండుగ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మన సాంస్కృతికి అద్దం పట్టేలా భారతీయ పండుగలు వాటి ప్రాముఖ్యత భిన్నత్వంలో ఏకత్వం అర్థమయ్యేలా విద్యార్థులు రామాయణంలోని కొన్ని ఘట్టాలను కళ్ళకు కట్టినట్టుగా ప్రదర్శించారు. బోనాలు,దీపావళి,దసరా,క్రిస్మస్, రంజాన్,సంక్రాంతి,ఉగాది పండుగల ప్రాముఖ్యతను తెలిపే విధంగా ప్రదర్శనలు నిర్వహించారు.సంక్రాంతి సంబరాలలో భాగంగా భోగిమంటలు,రంగవల్లులు,నింగినంటినగాలిపటాలు, చిన్నపిల్లలకు భోగి పండ్లు పోవుట మొదలైన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలలో ముఖ్య అతిథులుగా డీ.జీ.ఎం గోపాల్ రెడ్డి, ఏజీఎం రవీందర్ బాబు, కోఆర్డినేటర్స్ మనోహర్, వాణి పాల్గొని విద్యార్థులను అభినందించారు.మన భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం కలిగినదని, మనసంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడే విధంగా కుల మతాలకు అతీతంగా పండుగలు జరుపుకుంటామని, మనమందరం భారతీయులం అని గర్వించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్స్ బాబ్జి,రవికుమార్, డీన్ రాజేందర్, రజిత,ఏవో మాధవి, కృష్ణ, వైస్ ప్రిన్సిపల్ స్నేహ, హరిత, ధరణి ధనలక్ష్మి ఉపాధ్యాయులు విద్యార్థిని,విద్యార్థులు స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నోముల ప్రాథమిక పాఠశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు



మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 11) : సంక్రాంతి పండుగ సంబరాలను మండలంలోని నోముల ప్రాథమిక పాఠశాలలో గురువారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. విద్యార్థులు చక్కటి సాంప్రదాయ దుస్తులు ధరించి, ముగ్గులు వేస్తూ , పాఠశాల ప్రాంగణాన్ని అందంగా అలంకరించారు. సంక్రాంతి ముందస్తు సంబరాలను విద్యార్థులు జరుపుకోవడంతో పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా విద్యార్థులకు గాలి పటాలు ఎగురవేయుడం, ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అనంతరం ఉపాధ్యాయులు సంక్రాంతి విశిష్టత, సాంప్రదాయాలు, సంస్కృతి గురించి అర్థమయ్యేలా విద్యార్థులకు వివరించారు. పాఠశాల ఆవరణలో వేసిన రంగవల్లులు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులు వ్యవసాయ అధికారుల సలహాలు పాటించాలి

### -కోఆర్డినేటర్ డా.లక్ష్మయ్య, సీనియర్ శాస్త్రవేత్త వాణిశ్రీ



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 11) ఃరైతులు వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పాటించాలని ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డా.లక్ష్మయ్య, సీనియర్ శాస్త్రవేత్త వాణిశ్రీ తెలిపారు. చేవెళ్ల మండల పరిధిలోని మీర్జగూడ, ఇబ్రహీంపల్లి గ్రామాల్లో శనగ, కుసుమ, కూరగాయ పంటలను పరిశీలించి సమాగ్ర సస్యరక్షణ, యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులు పంటలు సాగుచేసేముందు వ్యవసాయాధికారులు, శాస్త్రవేత్తల సలహాలు తీసుకోవాలని సూచించారు. రైతులు ఆధునిక పంటలపై దృష్టిసారిస్తే అధిక లాభాలు పొందవచ్చున్నారు. ఈకార్యక్రమంలో ఏడీఏ రమాదేవి, మండల వ్యవసాయాధికారి తులసి, మీర్జగూడ సర్పంచ బీమయ్య తదితరులు ఉన్నారు.

## యువత వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలి : శ్రీనివాస్‌రెడ్డి,విష్ణువర్ధన్

### మహేశ్వరంలో వివేకానంద 161 జయంతి కార్యక్రమం



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జనవరి 11): స్వామీ వివేకానందను యువత ఆదర్శంగా తీసుకోవాలని ధర్మజాగరణ ప్రముఖ్ ఏడుదొడ్ల శ్రీనివస్‌రెడ్డి, గ్రేటర్‌హైదరాబాద్ సంఘటన కార్యదర్శి ఆర్ విష్ణు వ ర్ధన్‌లు అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో స్వామీ వివేకానంద 161 జయంతి ఉత్సవాలు ,యువ కాంత్రి క్రీడోత్సవాలు ఘనంగా నిర్వహించారు.అంతకు ముందు స్వామి వివేకానంద చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వివేకా నంద యువతకు ఆదర్శం అని ప్రతి విద్యార్థి ఆయన సూక్తులను మాటలను అధర్శంగా తీసుకోవాలని, దేశం కొసం ప్రతి విద్యార్థి ఆలోచిం చాలని, వివే కానందుని – మాట ఎబివిపి బాట అనే శ్లోకంతో స్వామి వివేకాంద అడు గుజాడల్లో ముందుకు పోతుందని, క్రీడలు విద్యార్థి మానసిక ఉల్లాసానికి దోహ దపడుతుందని క్రీడలలో గెలుపోటములు సహజమని వాటిని స్వీకరించాలని, ఇలాంటి కార్యక్రమాలను విద్యార్థులు ఉపయోగించుకోవాలని అన్నరు. ఈ క్రీడలో కబడ్డీ 8జట్లు, వాలీబాల్ 8జట్లు., క్విజ్ , వ్యాస రచన లో పాల్గోన్నారు . వీరిలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు కందడి శ్రీరామ్, విబాఘ్ సంఘటన కార్యదర్శి పృధ్వీ జి, జిల్లా కన్వీనర్ మల్లకెడి సాయి చరణ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిందు, నగర కార్యదర్శి జమాల్పుర్ రాఘవేంద్ర, నాయకులు రాజేష్, వంశి, స్వామి,వేణు, రఘు, శివ చరణ్ వంశి, చంటి, మహేశ్ తదితరులు పాల్గన్నారు.



సూర్య



## విజయ నేత్రాలయ ఐ హాస్పిటల్ ఆద్వర్యంలో

# ఉచిత కంటి పరీక్ష క్యాంపు





పీర్జాదిగూడ, మేజర్ న్యూస్ (జనవరి 11)ః శ్రీ శ్రీస్వ యాం భు కళాభైరవ స్వామి ఆలయ ప్రాంగణంలో విజయ నేత్రాలయ ఐ హాస్పిటల్ వారు ఉచితంగా కళ్ళ పరీక్ష క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బండారిలక్ష్మారెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత నెల డిసెంబర్ 25వ తేదీన విజయ నేత్రాలయ ఐ హాస్పిటల్ ని ప్రారంభించడం జరిగిందని ఇలాంటి క్యాంపులు మున్ముందు మరెన్నో ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కంటి పరీక్ష క్యాంపును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం డాక్టర్ సుష్మ, మధుసూదన్ రెడ్డిలు మాట్లాడుతూ... ప్రతి పేషంట్‌కి ఉచితంగా కళ్లద్దాలు ఇస్తామని సర్జరీ అవసరమైనగా వారికి ఫీజులో 20 శాతం తగ్గిస్తామన్నారు. ఆలయం అమావాస్య సందర్భంగా అధిక సంఖ్యలో పాల్గొంటారని ఉద్దేశంతో ఫ్రీ చెకప్ క్యాంపును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సుమారు 300 పైగా ఫ్రీ క్యాంపుకు హాజరైనారని అందులో 150 మందికి గ్లాసెస్ ఇచ్చామన్నారు.

# స్ఫూర్తి ప్రధాత స్వామివివేకానంద

### నవీన ఆదర్శలో జయంతి ఉత్సవాల్లో ప్రిన్సిపాల్ డి.వి.నరేశ్‌రాజ్



నవీన ఆదర్శ పాఠశాలలో స్వామివివేకానంద చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 11): స్వామివివేకానందుడు భారతదేశానికి మాత్రమే కాదు..యావత్తు ప్రపంచ యువతకు స్ఫూర్తి ధాతగా నిలిచారని నవీన ఆదర్శ కాన్వెంట్ పాఠశాల ప్రిన్సిపాల్ డి.వి.నరేశ్‌రాజ్ అన్నారు. గురువారం కొడంగల్ పట్టణంలోని నవీన ఆదర్శ కాన్వెంట్ పాఠశాలలో స్వామివివేకానంద జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివివేకానంద చిత్రపటానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు నివాళులు అర్పించారు. విద్యార్థులు మహనీయుల జీవిత చరిత్రను తెలుసుకొని వారి ఆశయ సాధన కోసం కృషి చేయాలని సూచించారు. భారతీయ సంస్కృతిని, యువ శక్తిని ప్రపంచానికి చాటిన స్వామి వివేకానందుడు యువతరానికి స్ఫూర్తి ప్రధాత అన్నారు. విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాసం, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. అదే విధంగా సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని పాఠశాల ఆవరణలో విద్యార్థినిలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీల్లో జూనియర్స్ విభాగంలో 5వ తరగతి అద్వైత టీం విజేతగా నిలవగా, సీనియర్స్ విభాగంలో 8వ తరగతికి చెందిన సరిత టీం విద్యార్థినిలు బహుమతులు అందుకున్నారు. గాలిపటం పోటీల్లో లుక్మాన్, హేమంత్ బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు డి.వెంకటయ్య, వైస్ ప్రిన్సిపాల్ సంతోష, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ముగ్గులను పరిశీలిస్తున్న ప్రిన్సిపాల్ డి.వి.నరేశ్‌రాజ్, ఉపాధ్యాయులు

# సాంసృతి, సాంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి

- దుద్యాల మండల తహసీల్దార్ దానయ్య
- విద్యార్థులకు ముగ్గుల పోటీలు



నేతాజీ పాఠశాల ఆవరణలో ముగ్గుల పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (జనవరి 11): సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండగ అని దుద్యాల తహసీల్దార్ దానయ్య, జడ్పీహెచ్‌ఎస్ పాఠశాల హెచ్‌ఎం నెహ్రూచౌహన్ అన్నారు. గురువారం దుద్యాల మండల కేంద్రంలోని నేతాజీ విద్యానికేతన్ పాఠశాల ఆధ్వర్యంలో మండలంలోని పాఠశాలల విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబర్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముగ్గులు విద్యార్థుల్లో ఉండే ప్రతిభను వెలికితీస్తాయన్నారు. సాంస్కృతిక అంశాలు మానసిక వికాసానికి, శారీరక, ఆరోగ్యానికి, ఏకగ్రాతకు ఎంతో దోహదపడతాయన్నారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులు అందించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పి.రాఘువేందర్‌యాదవ్, ఉపాధ్యాయులు శ్వేత, రఘు, శ్రీనివాస్, అన్వర్, జయశ్రీ, సాగరిక, హైమద్, పార్వతి, కవిత, యాదమ్మ, నవనీత, రూపవతి, సన, సమ్రీన్, శ్రీలత తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా బొంరాస్‌పేట్ మండల కేంద్రంలోని రెయిన్‌బో పాఠశాలలో సంక్రాంతి పండగను పురస్కరించుకొని విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఉపాధ్యాయులు బహుమతులు అందించారు.



విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న ఎంఈవో, ఉపాధ్యాయులు



బొంరాస్‌పేట్ రెయిన్‌బో పాఠశాలలో ముగ్గుల పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

# భస్తీ దావఖాన పరిశీలన



భస్తీ దావఖానా సౌకర్యాలపై ఆరా తీస్తున్న జిల్లా ఆదనపు కలెక్టర్ ఆగస్త్య.

కీసర,మేజర్‌న్యూస్ఃనాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లి లోని వార్డు ఆఫీస్ లో ఉన్న బస్తీ దావఖానను జిల్లా అడిషనల్ కలెక్టర్ అభిషేక్ అగస్త్య పరిశీలించారు. బస్తీ దవాఖానాలో మెడికల్ ఆఫీసర్ గత రెండు మాసముల నుండి హాజరు కాకపోవటంపై ఆరా తీసి త్వరలోనే డియంహెచ్‌ఓతో చర్చించి కొత్త మెడికల్ ఆఫీసర్‌ను నియమిస్తామని హామీఇచ్చారు. నాగారం మున్సిపల్ చైర్మ న్ చంద్రా రెడ్డి అర్బన్ ప్రజల కొరకు స్థలం కేటాయించాలని అడిషనల్ కలెక్టర్ గారిని కోరా రు. రాంపల్లి లోని బస్తీ దవాఖానా ప్రక్కన సీనియర్ సిటిజన్ రీడింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తే జిల్లా గ్రంథా లయ సంస్థ నుండి బుక్స్ మంజూరు చేపిం చుకుం టామని తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్ ,కమిషనర్ రాజేం ద్ర కుమార్ మేనేజర్ చంద్రశేఖర్, 2వ వార్డు కౌన్సిలర్ నాగేష్ గౌడ్ పాల్గొన్నారు.

# విశ్వకర్మలంతా ఐక్యంగా ఉండాలి

- విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు చెన్నయ్య చారి
- విశ్వకర్మ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



నూతనంగా ఎన్నికైన విశ్వకర్మ సంఘం సభ్యులు.

పరిగి మేజర్ న్యూస్ (జనవరి 11)ః విశ్వకర్మలంతా ఐక్యంగా ఉండి ఎదుగాలని విశ్మకర్మ సంఘం అధ్యక్షుడు చెన్నయ్య చారి అన్నారు. పరిగి పట్టణ విశ్వకర్మ సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు చెన్నయ్యచారి మాట్లాడుతూ....విశ్వకర్మ కులస్తు లంతా ఐక్యంగా ఉండి పోరాడితేనే ఏదైనా సాధించగలుగుతామన్నారు. ఆర్థికం గా, రాజకీయంగా ఎదుగాలంటే ఐక్యతతోనే సాధ్యమన్నారు. సంఘం అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. విశ్వకర్మ సంఘం ఉపాధ్యక్షుడిగా రవి చారి, రమేష్ చారి,కార్యదర్శులుగా రామలింగం చారి, వినోద్ చారి, కోశాధికారులుగా బ్రహ్మచారి, షణ్ముఖ చారి, సలహాదారులుగా నవీన్ చారి, రఘు చారి, రాజేశ్ చారి తదితరులను ఎన్నుకున్నారు.

# యువత క్రీడల్లో రాణించాలి

### ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 11)ః నేటి యువత క్రీడల్లో రాణించి తమ ప్రతిభను చాటాలని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. గురువారం బండవెల్కిచర్ల గ్రామంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ... క్రీడలు ఆడటం ద్వారా మానసిక ఉల్లాసంతో పాటు శారీరకంగా దృఢంగా ఉంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సత్యహరిచంద్ర, డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బి.ఎస్ ఆంజనేయులు, బ్లాక్ టు అధ్యక్షుడు భరత్ కుమార్, ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, జిల్లా యువ నాయకులు కుమ్మరి స్వామి, మండల నాయకులు జోగు వెంకటయ్య గౌడ్, కృష్ణయ్య, దామోదర్ రెడ్డి, బాల్ రెడ్డి, రవీందర్ నాయక్, విఠల్ నాయక్, నిర్వహకులు గోవర్ధన్ రెడ్డి, నాయకులు పులింగ చిన్న వెంకటేష్, శివానంద్, బాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో సత్సంబంధాలు కొనసాగిస్తుంది

- పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ రాష్ట్రంలో 10 స్థానాల్లో గెలుస్తుంది
- చేవెళ్ల మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి.

వికారాబాద్,మేజర్న్యూస్(జనవరి11) : రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో మంచి సంబంధాలను కొనసాగిస్తుందని బిజెపి నాయకుడు చేవెళ్ల మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గతంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో మంచి సంబంధాలను కొనసాగించలేదన్నారు. కానీ ప్రస్తుతం అధికారం ఉన్న ప్రభుత్వం కేంద్రంతో మంచిగా వ్యవహరిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా రాష్ట్ర ప్రభుత్వానికి మంచిగా సహాయ సహకారాలు అందిస్తున్నారు. మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అయిందన్నారు. ప్రపంచ దేశాలలో భారతదేశం ఐదో స్థానానికి చేరుకుందని, మూడో స్థానానికి చేరుకుంటుందని చేశారు. కరుణ కాలంలో ఎన్నో దేశాలకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఉచితంగా వ్యాక్సిన్ పంపించారన్నారు. కాంగ్రెస్ హయాంలో దివాలా తీసిన బ్యాంకులో లాభాల బాటలో పయనిస్తున్నాయన్నారు. ధనవంతులకు బ్యాంకు రుణాలు ఇస్తే 70 శాతం మాత్రమే తిరిగి చెల్లిస్తున్నారని, అదే పేదలకు బ్యాంకు రుణాలు ఇస్తే 99 శాతం చెల్లిస్తున్నారని చెప్పారు. దీనికి గాను పేద వర్గాల ప్రజలకు కేంద్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తున్నారు. ఈ విలేకరుల సమావేశంలో బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షుడు సదానంద రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పాండుగౌడ్, నాయకులు నరోత్తం రెడ్డి, శ్రీధర్ రెడ్డి, మిట్ట పరమేశ్వర్ రెడ్డి, రఘు, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## సమాజ అభివృద్ధిలో పత్రికల పాత్ర కీలకం

- ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి
- సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే, స్థానిక నాయకులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 11)ః సమాజ అభివృద్ధిలో పత్రికల పాత్ర కీలకమని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. గురువారం సూర్య దినపత్రిక క్యాలెండర్ను స్థానిక నాయకులతో కలిసిఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలను చైతన్యవంతం చేయడంలో పత్రికలు ముందుంటాయని ఆయన అన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పత్రికలు పని చేస్తాయని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సత్యహరిచంద్ర, డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బి.ఎస్ ఆంజనేయులు, బ్లాక్ టు అధ్యక్షుడు భరత్ కుమార్, ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, జిల్లా యువ నాయకులు కుమ్మరి స్వామి, మండల నాయకులు కృష్ణయ్య, దామోదర్ రెడ్డి, పులింగ చిన్న వెంకటేష్, శివానంద్ బాలు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ శాసనసభ స్పీకర్ను మర్యాద పూర్వకంగా కలిసిన ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్





బషీరాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 11)ః బషీరాబాద్ ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్, తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ సునీత మహేందర్ రెడ్డి, బషీరాబాద్ జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్రెడ్డిని కలిసిన బొంరాస్పేట్ కాంగ్రెస్ నేతలు



సీఎం రేవంత్రెడ్డితో బొంరాస్పేట్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 11): తెలంగాణ సీఎం ఎనుముల రేవంత్రెడ్డిని బొంరాస్పేట్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిశారు. గురువారం హైదరాబాద్లో సీఎం రేవంత్రెడ్డిని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సిములుగౌడ్, దుద్యాల మండల అధ్యక్షుడు ఆవుటి శేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాంచంద్రారెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు బ్యాగరి రాములు, మాజీ సర్పంచ్ బ్యాగరి చెన్నమ్మ, టౌన్ ప్రసిడెంట్ రవిగౌడ్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నా... కాన్వాయ్ కోసం ప్రజలను ఇబ్బందులు చేయకండి

**తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**



మర్పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 11)ః తన కాన్వాయ్ వస్తే ప్రజల వాహనాలను ఆపి ఇబ్బందులకు గురి చేయకూడదని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. గురువారం మర్పల్లి మండలంలోని పంచలింగాల్గ్రామంలో ఒక శుభకార్యక్రమానికి హాజరైన ఆయన పోలీస్ అధికారులకు ఆదేశించారు. ప్రజల్లో తను సాధారణ పౌరుడిలా ఉంటానని తన వాహనం వస్తే ఇతర వాహనాలను ఆపి వారి సమయం వృదా చేయరాదని పేర్కొన్నారు.




ప్రజాపాలన దరఖాస్తులను పరిశీలిస్తున్న ఆదనపు కలెక్టర్ ఆగస్త్య.

కీసర,మేజర్న్యూస్: నాగారం పుర పాలిక సంఘం పరిధిలోని కే.జి.ఆర్ కాలేజీలో నిర్వహిస్తున్న ప్రజా పాలన దరఖాస్తుల ఆన్ లైన్ నమోదు ప్రక్రియను స్థానిక సంస్థల మేడ్చల్ మల్కాజిగిరి అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆన్ లైన్ నమోదు ప్రక్రియ తీరును చూసి ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ జి.రాజేందర్ కుమార్ , మేనేజర్ చంద్రశేఖర్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రెండోరోజు అట్టహాసంగా విజ్ఞాన వస్తు ప్రదర్శన



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న కరస్పాండెంట్ సువర్ణగోవర్ధన్రెడ్డి

కడ్తాల్, మేజర్న్యూస్ (జనవరి 11): కడ్తాల్ మండల కేంద్రంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో విద్యార్థులచే నిర్వహిస్తున్న విజ్ఞాన వస్తు ప్రదర్శన రెండోరోజు గురువారం అట్టహాసంగా సాగింది. ఈ సందర్భంగా 352 విద్యార్థులచే తయారు చేయబడిన 162 సాంకేతిక పరికరాలతో కూడిన ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. విద్యా వైజ్ఞానిక ప్రదర్శనకు లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ అధ్యక్షులు యాచారం వెంకటేశ్వర్లు గౌడ్, లయన్స్ క్లబ్ సభ్యులతో కలిసి హాజరై ప్రదర్శనలను తిలకించి విద్యార్థులను అభినందించారు.



అదే విధంగా సైన్స్ ఫేర్ కార్యక్రమానికి కడ్తాల్ జిల్లా పరిషత్ పాఠశాల, కస్తూర్బాగాంధీ పాఠశాల, ఆమనగల్లు వివేక విద్యా భారతి, సాయిరెడ్డిగూడ ప్రాథమిక పాఠశాల, కృష్ణవేణి హై స్కూల్, ఎస్విఎస్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక నాయకులు, పాఠశాల పూర్వ విద్యార్థులు హాజరై ప్రదర్శనలను తిలకిం చారు. ముగింపు కార్యక్రమంలో భాగంగా విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రతిభకనబర్చిన విద్యార్థినీ, విద్యార్థులకు ప్రగతి ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ కె.సువర్ణ గోవర్ధన్ రెడ్డి బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థినుల చే నిర్వహించి న వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కె. గోవర్ధన్రెడ్డి, ప్రిన్సిపాల్ బిన్ను, పాఠశాల ఉపాధ్యాయులు శ్రీరాములు, రాజు, జిలాని, సోహెల్, సాజి, శ్యామ్, సహదేవ్, చార్లెస్, విద్యార్థినీ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



వైజ్ఞానిక ప్రదర్శనలను తిలకిస్తున్న లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెంకటేశ్వర్లుగౌడ్

## గుమ్మడవెల్లి పాఠశాలలో రంగోళి పోటీలు



గుమ్మడవెల్లిలో రంగోళి పోటీలు

కందుకూరు, మేజర్ న్యూస్ ( జనవరి 11): సంక్రాంతి పండగ సందర్భంగా యుపిఎస్ గుమ్మడవెల్లి పాఠశాలలో రంగోళి, గాలిపటములు కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గౌర ప్రభాకర్ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం ధర్మనాయక్ , ఉపాధ్యాయులు కె. బాలరాజు, ఎన్. శ్రీకాంత్ , విజయదుర్గ, రాధిక , మంగగారు, అంగన్వాడి టీచర్స్ శ్రీకాంత, జహంగీర్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ తీగల అనిత హరినాథ్ రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. కందుకూరు జడ్పిటిసి బొక్క జంగారెడ్డి ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు అనితారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిటిసి రాజశేఖర్ రెడ్డి, పాండు గౌడ్, బర్కం వెంకటేష్, తాళ్ల కార్తీక్, బొక్క దీక్షిత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. మేజర్ న్యూస్, కందుకూర్

## ప్రధాని మోడీ చేసిన సాయాన్ని మరిచి

# దుర్బుద్ధిని ప్రదర్శించిన మాల్దీవ్స్‌కు బుద్ది చెప్పాలి

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్ రెడ్డి



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జనవరి, 11):చైనా చేతిలో కీలుబొమ్మగా మారి దేశ అస్తిత్వాన్ని మోడీపై అహంకారపు వ్యాఖ్యలు చేసిన మాల్దీవ్స్ దేశానికి ఒక్క తాటిపై ఉండి బుద్ది చెప్పాల్సిన అవసరం దేశ ప్రజలపై ఉందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఘట్కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్ రెడ్డి అన్నారు.గురువారం ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ విశ్వ మానవ సిద్ధాంతంతో శతాబ్దాలుగా క్లిష్ట పరిస్థితుల్లో ప్రపంచంలోని అనేక దేశాలకు అండగా నిలిచే గొప్ప గుణమున్న భారతదేశం పట్ల,దేశాన్ని ప్రపంచ చిత్రపటంలో అగ్రబాగంలో నిలుపడానికి అనునిత్యం ఖర్మ యోగిలా పనిచేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీపై గతంలో కరోనా విపత్తును ఎదుర్కొనే దివ్య ఔషదం టీకాలను మొట్టమొదటి ప్రాధాన్య క్రమంలో అందజేసినప్పటికీ అదేవిధంగా భారతదేశం మాల్దీవులకు అనేక సార్లు అండగా నిలిచినప్పటికీ హిందూ మహా సముద్రంపై ఆధిపత్యం కొరకు చైనా దేశం ఆడుతున్న నీచపు క్రీడలో బాగంగా అనుచిత వ్యాఖ్యలు చేసిన మాల్దీవులకు బుద్ది చెప్పేలా ఆ దేశ పర్యటనలను బహిష్కరించి దేశం యొక్క విలువను మాల్దీవులు చైనా ద్వాయానికి చాటిచెప్పాలని పిలుపిచ్చారు.అదే సందర్భంగా ఇటీవల మోడీ దేశ పర్యాటానికి తలమానికంగా ఉంది గత పాలకుల అసమర్ధత వల్ల మరుగున పడ్డ వజ్రం వంటి వెలుగులు విరజిమ్మే లక్ష్యద్వీప్ ప్రాంతం పర్యాటకంగా అత్యంత సుందరమైన ప్రదేశం అని మోడీ గారి దూర దృష్టితో ఇటీవల పర్యటించి సామాజిక మాధ్యమాల్లో ద్వారా తెలిపిన అద్భుత ప్రదేశాన్ని మనం పర్యాటకంగా ప్రోతహించాల్సిన అవసరం ఉందని అన్నారు.

## కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ప్రయోజనం కల్పించడమే

# వికసిత్ భారత్ సంకల్పయాత్ర లక్ష్యం

### ఎంపిపి ఏనుగు సుదర్శన్ రెడ్డి



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జనవరి, 11):వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, మేడ్చల్ నియోజకవర్గం, ఘట్కేసర్ మండల్ వెంకటాపురం గ్రామంలో మండల్ ఎంపిపి ఏనుగు సుదర్శన్ రెడ్డి అధికారుల తో కలిసి కేంద్ర ప్రభుత్వ శాఖల పనితీరుకు సంబంధించి ఏర్పాటు చేసిన ఫోటోల విడియో స్క్రీన్, ప్రత్యేక క్యాలెండర్‌ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగాసుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ దేశంలోని మారుమూల ప్రజల్లోనూ మార్పు తీసుకురావడంతో పాటు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ప్రయోజనం కల్పించడమే లక్ష్యంగా వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని నరేంద్రమోదీ ప్రభుత్వం చేపట్టిందని. 370 ఆర్టికల్, ట్రిపుల్ తలాఖ్ చట్టాలను రద్దు చేసి దేశాన్ని సుసంపన్న, సుభిక్ష, శక్తిశాలీగా మార్చిన ధీరుడు నరేంద్ర మోదీ అని అన్నారు.

4 కోట్ల మందికి ఇండ్లు, ఇంటింటికీ మరుగుదొడ్లు, 10 కోట్ల మందికి ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు, ఉచిత కరోనా వాక్సిన్, 80 కోట్ల మందికి ఉచిత బియ్యంతో అనునిత్యం పేదల సంక్షేమం కోసం కృషి చేస్తున్న మన వీరుడు నరేంద్రమోదీ జీ అని మరియు ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. రైతులను ఆదుకునేందుకు మోదీ జీ విప్లవాత్మక చర్యలు తీసుకున్నారని, రైతులు, చిరు వ్యాపారులు రుణాలందక ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి నుండి కాపాడేందుకు బ్యాంకులే వారి వద్దకు వెళ్లి రుణాలిచ్చేలా చేసిన ఘనత మోదీదేనన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అరుణ రెడ్డి, ఎల్ డి ఎం శ్రీనివాసులు, ఎంపీటీసీ రామారావు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు యువకులు, గ్రామంలోని ప్రజలు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో ప్రగతి సాధించాలి

### మహిళా సాధికారతపై అవగాహన కల్పించిన జిల్లా జండర్ స్పెషలిస్టు



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జనవరి 11) : మహిళలు అన్నిరంగాల్లో ఉత్సాహంతో పాల్గొని రాణిస్తు ఉత్తమ ప్రగతిని సాధించాలని జిల్లా జండర్ స్పెషలిస్టు వాసవి అన్నారు. గురువారం తూంకుంట మున్సిపల్ పరిధిలోని పోతాయిపల్లిలో జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో మహిళ సాధికారత అనే అంశంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా జండర్ స్పెషలిస్టు వాసవి విచ్చేసి మహిళలను ఉద్దేశిస్తు ప్రసంగించారు. మహిళలు ఎంచుకున్న రంగాల్లో లక్ష్యాన్ని చేరుకోవడానికి సతహాగా నిర్ణయాలు తీసుకొని స్థాయికి ఎదగాలని పిలుపు నిచ్చారు. నేటి సమాజంలో మహిళలపై జరిగే హింసల పట్ల మహిళలు హక్కుల, చట్టాలపై అవగాహన కలిగిఉండి రక్షణ పొందాలని ఆమె వివరించారు. ఇళ్ళలో జరిగే హింసలు, బయట ఎదురయ్యే హింసలు, హత్యచారాలు, పనిప్రదేశాలలో మహిళలు ఎదుర్కొంటున్న లైంగిక, శారీరకంగా, మానసికంగా, ఆర్థిక పరమైన వేధింపులకు లోనైనప్పుడు వారు ఆందోళన చెందకుండ ధైర్యంగా ముందుకు వచ్చి వారి సమస్యలను చెప్పుకొని పరిష్కరించుకునేల ప్రతి మహిళ ధైర్యంగా ముందుకు రావాలని ఆమె పిలుపు నిచ్చారు. మహిళల సమస్యలను చెప్పుకోవడానికి, పరిష్కరించుకొవడానికి, సహాయం పొందడానికి మహిళ హెల్ప్లైన్ 181 ఉందని ఆమె అవగాహన కల్పించారు. సుకన్య సమృద్ధి యోజన, ఆటల్ ఫెన్షన్ యోజన, ముద్ర లోన్స్, స్టాండ్ అప్ ఇండియా స్కీం, గృహహింస చట్టం, పోక్సో చట్టాలపై సహాయం పొందేందుకై హెల్ప్ లైన్ నెంబర్లు - 1098, 14567 లను సంప్రదించాలని ఆమె మహిళలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులు, ఇతర సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి /షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

### కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి.

పూడూరు మేజర్ న్యూస్ (జనవరి 11):
కళ్యాణ లక్ష్మి /షాది ముబారక్ పేదలకు ఒక వరం అని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో గురువారం అర్హులైన 64 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి /షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

ఈ ఆర్థిక సంవత్సరం నుంచి కల్యాణ లక్ష్మి 1,16,000 తో పాటు తులం బంగారం కూడా అందజేశామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆరు గారెంటీలను కచ్చితంగా అమలు చేస్తామని అన్నారు. దరఖాస్తులను జాగ్రత్తగా పరిశీలించి అన్ని వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని అధికారులకు సూచించారు.

అధికారులు నాయకులు కలిసి సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మల్లేశం, జడ్పిటిసి మేఘమాల గుప్త, ఎంపిటిసి సల్మా తాజుద్దీన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురేందర్, సొసైటీ చైర్మన్ సతీష్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి మాజీ సర్పంచ్ పెంటయ్య, సర్పంచులు శ్యాం కుమార్, విష్ణువర్ధన్ రెడ్డి, రాజ వర్ధన్ రెడ్డి, రామస్వామి, ఎంపిటిసి ఆరిఫ్ ఖాన్, తాసిల్దార్ రమాదేవి, ఎంపీడీవో ఉమాదేవి, డిటి మోహన్, ఎం.ఆర్.ఐ లు వివేక్, గిరిధర్, గోపాల్, మైనార్టీ నాయకులు అజీమ్ పటేల్, అంబటి రాజు, వెంకట దాస్, యాదగిరి గౌడ్, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్, కాటం రామచంద్రయ్య, నారాయణ సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## 13న, హకీంపేటలో మహిళా శక్తి సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

### మహిళ శక్తి మై వాయిస్ సంఘం అధ్యక్షురాలు హైమా రెడ్డి



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జనవరి 11) : శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపల్ పరిధిలోని హకీంపేటలోని గాంధీ విగ్రహం వద్ద ఈ నెల 13న, శనివారం ఉదయం 9 గంటలకు మహిళా శక్తి మై వాయిస్ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మ ఎగ్గుల పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షురాలు హైమారెడ్డి, కార్యదర్శి రాణి సింహాలు తెలిపారు. గురువారం వారు మీడియాకు వెల్లడించారు. సంక్రాంతి పండగను పురస్కరించుకొని తెలంగాణ సాంప్రదాయ, సంస్కృతిని ప్రతిభింబించేలా మహిళలను ప్రోత్సహించేందుకై ఈ ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నట్లు వారు చెప్పారు. తమ మహిళా సంఘం 2016 నుంచి ముగ్గుల పోటీలను నిర్వహిస్తు మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఉద్దేశ్యంతో ప్రొత్సహిస్తు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ ముగ్గుల పోటీల్లో విజేతలుగా గెలుపొందిన మహిళలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను, ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్క మహిళకు తమ సంఘం తరపున కన్సోలేషన్ బహుమతులను ప్రధానం చేయనున్నట్లు వారు వివరించారు. ఈ ముగ్గుల పోటీల్లో తూంకుంట మున్సిపల్ పరిధిలోని అసక్తి గల మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధ్యక్షురాలు హైమారెడ్డి, కార్యదర్శి రాణి సింహాలు పిలుపు నిచ్చారు.

## ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులుగా ఆనంద్ మాదిగ



వికారాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 11): మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా పి. ఆనంద్ మాదిగ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం- వికారాబాద్ జిల్లా కేంద్రంలోని క్లబ్ ఫంక్షన్ హాల్లో మహాజన సోషలిస్టు పార్టీ - జిల్లా సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీ ఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కోళ్ల శివ మాదిగ హాజరయ్యారు. ఈ సవేశంలోనే మందకృష్ణ మాదిగ స్థాపించిన మహాజన సోషలిస్టు పార్టీనీ తెలంగాణ వ్యాప్తంగా సంస్థాగతంగా నిర్మాణం చేయడానికి రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు ఎం ఎస్ పి వికారాబాద్ జిల్లా కమిటీ ఎన్నిక చేశారు. జిలా అధ్యక్షులు పి ఆనంద్‌తో పాటు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా బిమని స్వామిదాస్ మాదిగ, జిల్లా ఉప అధ్యక్షుడు తనేం నర్సింలు మాదిగ, బి.కృష్ణ మాదిగ, పులుసు మామిడి నర్సింలు మాదిగ, సహాయ కార్యదర్శి మున్యప్ప మాదిగ, లను నియమించారు. అదేవిధంగా మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్లను నియమించారు. వికారాబాద్ జిల్లా కన్వీనర్ గా పెద్దపురం శివాజీ మాదిగ - కో కన్వీనర్లుగా - 4 గురుని నియమించారు. వీరిలో దందుగుల జాని మాదిగ, అజయ్ ప్రసాద్ మాదిగ, వుమశంకర్ మాదిగ, బాలరాజు మాదిగను నియమించారు.



మర్పల్లి మండల పరిధిలోని పంచలింగాల్ గ్రామంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సనగారి కొండల్ రెడ్డి అన్న కుమారుడి జన్మదిన వేడుకలకు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, జెడ్పి చైర్‌పర్సన్ సునితా రెడ్డిలు హాజరైనారు. **మర్పల్లి,మేజర్ న్యూస్ (జనవరి 11):**

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్(జనవరి, 11):నేడు పోచారం మున్సిపాలిటీ పరిధి రాజీవ్ గృహకల్ప కాలనీ, సంస్కృతిటౌన్ షిప్ లోని 11కేవి విద్యుత్ ఫీడర్ల పరిధిలలో విద్యుత్ లైన్ల మరమ్మత్తులు, చెట్ల కొమ్మలు తొలిగించే పనుల నిమిత్తం విద్యుత్ సరఫర నిలిపివేయడం జరుగుతుందని, దీనికి ప్రజలు సహకరించాలని నారపల్లి సబ్ స్టేషన్ ఏఈ వి. ప్రదీప్ కుమార్ తెలిపారు. రాజీవ్ గృహకల్ప కాలనీ 11కేవి ఫీడర్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీ, ఆర్ఎన్ఎల్ హైట్స్, మయూరి డెవలపర్స్, సాయి నగర్, ఫకీర్ టెక్యా, ఎమ్రాల్డ్ హైట్స్, సూర్య నగర్ కాలనీలలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ సరఫర నిలిపివేయ బడుతుందని పేర్కొన్నారు. సంస్కృతిటౌన్ షిప్ 33/ 11 కేవి ఫీడర్ పరిధిలోని టౌన్ షిప్ డి2, డి3, డి 4 నుండి 35, సీ1, సీ-2, సీ3 ప్రాంతాలలో మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫర నిలిపివేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. దీనికి ప్రజలు సహకరించాలని ప్రదీప్ కుమార్ కోరారు.

# జిల్లాస్థాయి సైన్స్‌ఫేర్‌లో ఇర్విన్ జడ్‌పిహెచ్‌ఎస్ విద్యార్థుల ప్రతిభ

▶▶ ఇబ్రహీంపట్నం వేదికగా నిర్వహించిన సైన్స్‌ఫేర్‌లో జిల్లా వ్యాప్తంగా 330 ప్రదర్శనలు

▶▶ పోటీల్లో ద్వితీయ స్థానం పొందిన ఇర్విన్ విద్యార్థులు నచ్చికేత్‌రెడ్డి, బృందాన్ని అభినందించిన హెచ్.ఎం, ఉపాధ్యాయులు






మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 11): ఇబ్రహీంపట్నం గురుకుల విద్యాపీట్ వేదికగా ఈనెల 9, 10 తేదిలలో నిర్వహించిన జిల్లా స్థాయి విజ్ఞాన వస్తుప్రదర్శనలో ఇర్విన్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభకనబర్చి ద్వితీయస్థానం దక్కించుకున్నట్లు పాఠశాల ఉపాధ్యాయులు, టియూటిఎఫ్ ఉపాధ్యాయసంఘం రాష్ట్ర నేత పులికంటి మొగులయ్య తెలిపారు. ఈ సందర్భంగా డిస్టిక్ లెవెల్ బాల్ వైజ్ఞానిక ప్రదర్శనలో భాగంగా జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు 330 ప్రదర్శనలు నిర్వహించగా అందులో ఇర్విన్ జడ్‌పిహెచ్‌ఎస్‌కు చెందిన విద్యార్థి సూధిని నచ్చికేత్‌రెడ్డి, సహచరబృందం ఆధ్వర్యంలో నిర్వహించిన అప్పర్ ప్రైమరీ విభాగంలో అగ్రికల్చర్ సబ్ థెమ్ లో పెస్ట్ కంట్రోల్ బై బీ వేక్టార్స్ అనే ప్రాజెక్టుకు జిల్లాస్థాయిలో ద్వితీయస్థానం దక్కినట్లు ఆయన వివరించారు. ముగింపు కార్యక్రమానికి జిల్లా విద్యాధికారి సుసింధర్‌రావు ముఖ్య అతిధిగా హాజరై ప్రతిభకనబర్చిన ఇర్విన్ విద్యార్థి సూధిని నచ్చికేత్‌రెడ్డి, గైడ్ టీచర్లు జె .కరుణాకర్‌రెడ్డి, బిక్షపతిలను అభినందించి ప్రశంసాపత్రం, బహుమతి అందజేయడం జరిగిందని మొగులయ్య పేర్కొన్నారు. ఈ మేరకు జిల్లాస్థాయిలో ప్రతిభకనబర్చి ద్వితీయస్థానం దక్కించుకున్న తమ పాఠశాల విద్యార్థులకు గురువారం ప్రధానోపాధ్యాయులు పర్వతాలు, ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో అభినందించడం జరిగిందని ఆయన వెల్లడించారు.

# ప్రభుత్వం రైతుబంధు నిధులు విడుదల చేసి అన్నదాతలను ఆదుకోవాలి

▶▶ యాసంగి సీజన్ పంటల సాగుకు రైతుబంధు ఇవ్వడంపై రాష్ట్రప్రభుత్వం స్పష్టతనివ్వాలి ▶▶ గత నెలన్నర రోజులకు ముందే బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు ఇవ్వజూస్తే ఎన్నికల కోడ్ సాకుగా చూపారు ▶▶ కొత్తప్రభుత్వం అధికారం చేపట్టి నెలరోజులవుతున్నా ఎకరంలోపు భూములున్న రైతులకే రైతుబంధు నిధులు ▶▶ ప్రభుత్వం పంటలు సాగుచేసే ప్రతి రైతుకు సకాలంలో రైతుబంధు అందించి ఆదుకోవాలి : ఇర్విన్ సర్పంచ్ రాజమోని పుష్పలతజంగయ్యయాదవ్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 11): యాసంగి సీజన్ ఆరంభ మై రోజులు గడుస్తున్నా ప్రభుత్వం ద్వారా పంటల పెట్టుబడి సాయం కింద అందాల్సిన రైతుబంధు అందక అన్నదాతలు ఆందోళనకు గురవుతున్నట్లు మాడ్గుల మండలం ఇర్విన్ సర్పంచ్ రాజమోని పుష్పలతజంగయ్యయాదవ్ అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎకరాకు 5వేల రూపాయల చొప్పున యేడాది రెండు పంటలకు 10వేల రూపాయల పంటల పెట్టుబడి సాయం కింద సీజన్ ప్రారంభానికి ముందే విడుదల చేసేదని, కాని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అధికారం చేపట్టి నెలరోజులు దాటుతున్నా రైతులకు నేటికి యాసంగీ సీజన్ రైతుబంధు నిధులు పూర్తిగా విడుదల చేయడం లేదని సర్పంచ్ విచారం వ్యక్తం చేశారు. ఈమేరకు గురువారం ఇర్విన్ గ్రామంలో సర్పంచ్ పుష్పలతజంగయ్యయాదవ్ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి సీజన్ మాధిరిగానే ఈ యేడాది యాసంగి సీజన్ పంటల పెట్టుబడి సాయం కింద రైతుబంధు ఇవ్వజూస్తే ఎన్నికల కోడ్‌ను సాకుగా చూపినవారు అధికారంలోకి వచ్చి నెల రోజులు దాటుతున్నా అవే నిధులను రైతులకు ఇవ్వకుండ కాలయాపన చేయడంలో ఆంతర్యమేమిటన్నారు. ఇప్పటికి కేవలం ఎకరా లోపు భూములున్న రైతులకు మాత్రమే రైతుబంధు నిధులు అందినట్లు తెలుస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి యాసంగి సీజన్‌లో పంటలు సాగుచేసే ప్రతిరైతుకు రైతుబంధు నిధులు విడుదల చేసి అన్నదాతలను ఆదుకోవాలని సర్పంచ్ పుష్పలతజంగయ్యయాదవ్ కోరారు.

# కొత్తగూడలో మార్మోగిన అయ్యప్ప స్వామి శరణు ఘోష

## ఘనంగా అయ్యప్పస్వామి ఇరుముడి మహా పడి





కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 11):మండల పరిధిలోని కొత్తగూడ గ్రామంలో గురువారం మారుమోగిన అయ్యప్ప మహా పడిపూజ. 54 వ సారి యాత్ర చేస్తున్న సందర్భంగా చంద్రమోహన్ నాయర్ గురుస్వామికి కొత్తగూడ గ్రామ సర్పంచ్ సాధ మల్లారెడ్డి గురుస్వామి ఆధ్వర్యంలో నటరాజ ప్రతిమ అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. సమాజంలోని ఎంతోమందికి అయ్యప్ప మాల వేసి క్రమశిక్షణ కలిగి ఉండాలని చెప్పడంతో పాటు 18 మెట్లు ఎక్కించి పుణ్యాత్ములుగా తీర్చి దిద్దుటకు గురుస్వామి చేసిన కృషి అమోఘమన్నారు. అంతకు ముందుకు వివిధ దేవతామూర్తుల భక్తి గీతాలతో భజన బృందం భక్తులను అలరించారు. 41 రోజులపాటు దీక్షబూని 21 మంది అయ్యప్ప మాల ఆధారము ఇరుముడి తో శబరిమలై బయలు దేరారు. పూజ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహరెడ్డి, జడ్పీటిసి సభ్యులు బొక్క జంగా రెడ్డి, బొక్క మాధవ రెడ్డి , కాంగ్రెస్ నాయకులు కెఎల్‌ఆర్ , ఏనుగు జంగారెడ్డి,గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 16న దివంగత సూధిని జైపాల్‌రెడ్డి జయంతి వేడుకలు

### – టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 11): విశిష్ట విలువలతో జాతీయ రాజకీయాల్లో మచ్చలేని నేతగా, ఉత్తమ పార్లమెంటేరియన్‌గా పురస్కారం పొంది మాడ్గుల మండలానికి దేశంలోనే ప్రత్యేక గుర్తింపు తెచ్చిన దివంగత మాజీ కేంద్ర మంత్రి సూధిని జైపాల్‌రెడ్డి 82వ జయంతి వేడుకలను ఈనెల 16న నిర్వహించనున్నట్లు తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్ కమిటి కార్యదర్శి, మాడ్గుల మాజీ ఎంపిపి సూధిని రాంరెడ్డి తెలిపారు. హైద్రాబాద్ నెక్లెస్‌రోడ్డులోని సంజీవయ్య పార్క్ ఎదుట జైపాల్‌రెడ్డి స్ఫూర్తి స్థల్ వద్ద ఉదయం 9గంటల నుండి నిర్వహించే కార్యక్రమానికి కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాల సూధిని అభిమానులు, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ మేరకు దివంగత సూధిని జయంతి వేడుకల కార్యక్రమ వివరాలను గురువారం సూధిని రాంరెడ్డి మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ వెల్లడించారు.

## మైనార్టీలకు అడ్డురాని మతం హిందూ వేడుకలకే అడ్డొచ్చిందా

### -సెక్యులర్ అంటే అన్ని మతాలను సమానంగా చూడడం కదా

### -బీజేపీ సీనియర్ కిచ్చంగారి వెంకట్‌రెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 11) ః మైనార్టీల పండుగలకు అడ్డురాని మతం హిందూ వేడుకలకే అడ్డొచ్చిందా....అని బీజేపీ సీనియర్ కిచ్చంగారి వెంకట్‌రెడ్డి ప్రశ్నించారు. దేశంలోని నలుమూలాల ప్రజల చందాలతో కట్టిన రామమందిర ప్రారంభోత్సవానికి రావడానికి ఈ సెక్యులర్ కాంగ్రెస్ పార్టీకి ఏం వచ్చిందని, సెక్యులర్ అంటే అన్ని మతాలను సమానంగా చూడడం కదా అని మండిపడ్డారు. కొన్ని మతాలకే మద్దతుగా ఉండడం సెక్యులరిజమా.... మేజార్టీ హిందువులా మనోభావాలు కాంగ్రెస్ పార్టీ పట్టించుకోదా.... అని ప్రశ్నించారు. నిషేదితా సంస్థ అయిన తబ్లిక్ జమాత్ ముస్లిం మతా ప్రచార సంస్థ పరిగిలో నిర్వహించిన ఇజ్తేమా సమావేశాలకు తెలంగాణ ప్రభుత్వం రూ.2.45 కోట్లు ప్రభుత్వధనం ఖర్చు చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. 2019నాటి సుప్రీం కోర్టు తీర్పును అనుసరించి శ్రీరాముని కోలిచే కోట్లాది మంది భక్తుల సెంటిమెంట్‌ను గౌరవించాల్సిన కాంగ్రెస్ పార్టీ పెద్దలు మతిస్థిమితం కోల్పోయారన్నారు. శ్రీరామున్ని ఊహాత్మాక మూర్తిగా పేర్కొంటూ అప్పట్లో కోర్టులో ఆఫిడవిట్ దఖాలు చేసిన కాంగ్రెస్ పార్టీ ఆయోధ్య రామమందిరానికి అనేక అటంకాలు సృష్టించిన విషయాలను దేశ ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఆయోధ్య రామమందిర నిర్మాణం, శ్రీరాముని అక్షింతల సేవలో కేవలం బీజేపీ వారే తప్ప వేరే పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు కనిపించలేదన్నారు. రంజాన్, క్రిస్మస్ పండుగలకు పోటీలు పడి విందులు ఇస్తారని, మన దౌర్భాగ్యా సెక్యులర్ పార్టీల నాయకులు రామాలయంలో శ్రీరాముడు ప్రాణఃప్రతిష్ట జనవరి 22 దగ్గర పడుతున్న కాంగ్రెస్ పార్టీ నేతలు త్రేతాయుగంలోని రాక్షస రావణుడిలా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. హిందుమతాన్ని చిన్న చూపు చూస్తున్న ఈ సెక్యులర్ పార్టీలకు ఆ అయోధ్యరామయ్య తగిన రీతి కనివిప్పు కలిగించి వాళ్లందరికి ముక్తిని కలిగించబోతున్నాడని తెలిపారు.

## సర్పంచుల పదవీ కాలాన్ని పొడిగించాలి

### ఆమనగల్లు సర్పంచ్ ల సంఘం అధ్యక్షురాలు గోదాదేవి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జనవరి 11 ) ప్రస్తుతం సర్పంచులపదవీకాలం జనవరి 31 తో ముగుస్తుందని తమ పదవి కాలాన్ని మరో ఆరు నెలలు పొడిగించాలని అమనగల్లు మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షురాలు ఎగిరిశెట్టి గోదాదేవి సత్యం తెలిపారు. ఈ సందర్భంగా ఆమెమాట్లా డుతూ... సర్పంచుల పదవి కాలాన్ని పొడిగించాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతిపత్రం అందజేస్తానని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో చేసిన పనులకు ఇప్పటికీ బిల్లులురాకపోవడం వలన సర్పంచులు ఎంతగానో ఆవేదన చెందుతున్నారన్నారు. తమ సమస్యలను దృ ఎష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంచి మనసుతో ఆలోచించి తమ పదవి కాలాన్ని పొడిగించి ఆదుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధికి చర్యలు

**కలెక్టరేట్‌లో ఎన్‌సిపిఈ ఇన్ఫ్రా స్ట్రక్చర్ ఇండియా (పి) లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ డా.ఎస్ఎం.సుభానితో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చేపట్టాల్సిన పనులను పరిశీలించిన కలెక్టరట్ నారాయణ రెడ్డి**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జనవరి11):కొడంగల్ మున్సిపాలిటీతో పాటు నియోజకవర్గం అభివృద్ధికి అధికారులు చర్యలు చేపడుతున్నారు.ఇందులో భాగంగా గురువారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ కన్ఫరెన్స్ హాల్‌లో కొడంగల్ పట్టణ సుందరీకరణపై జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఎన్‌సిపిఈ ఇన్ఫ్రా స్ట్రక్చర్ ఇండియా (పి) లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ డా.ఎస్ఎం.సుభాని తో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చేపట్టాల్సిన పనులను పరిశీలించారు. కొడంగల్ మున్సిపల్ పరిధిలో పార్కులు, పక్కా సిసి రోడ్లు, డ్రైనేజీలు, అంబేద్కర్ జంక్షన్ అభివృద్ధి, చెరువు కట్ట అభివృద్ధితో పాటు చెరువు వద్దబతుకమ్మ ఘాట్, నిమజ్జనం, డంపింగ్ యార్డ్, క్రిమిటోరియం, క్రీడా ప్రాంగణం, సెంట్రల్ లైటింగ్, జాతీయ అభివృద్ధి తదితర అంశాలపై చర్చించారు. అవసరమైన నిధులు తదితర



**సమావేశంలో చర్చిస్తున్న కలెక్టర్ నారాయణ రెడ్డి,అధికారులు.**

అంశాలను సంబంధిత అధికారులతో అధికారులతో సంప్రదించనున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు రాహుల్ శర్మ, లింగ్యా నాయక్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ నారాయణ అమిత్, కొడంగల్, వికారాబాద్ మున్సిపల్ కమిషనర్లు ప్రవీణ్ కుమార్, జాకీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపద సమయాల్లో అండగా సీఎంఆర్ఎఫ్

## కాంగ్రెస్ పార్టీ కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జ్ ఎ.తిరుపతిరెడ్డి



కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 11): ఆపద సమయాల్లో సీఎం సహాయ ఆర్థిక సహాయం అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జ్ ఎ.తిరుపతిరెడ్డి అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను బాధిత కుటుంబాలకు ఆయన అందించారు. నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి గురువారం హైదరాబాద్‌లో దుద్యాల మండలం ఈర్లపల్లి గ్రామానికి చెందిన విఠల్ కుటుంబ సభ్యులకు రూ.3లక్షలు, బొంరాస్‌పేట్ మండలం ఏర్పుమళ్ల గ్రామానికి చెందిన హరీశ్‌గౌడ్ కుటుంబ సభ్యులకు రూ.3లక్షలు, దౌల్తాబాద్ మండలం బాలంపేట్ గ్రామానికి చెందిన రాములు కుటుంబ సభ్యులకు రూ.1లక్ష, చంద్రకల్ గ్రామానికి చెందిన కే.సాయికుమార్ కుటుంబ సభ్యులకు రూ.3లక్షలు, దౌల్తాబాద్ మండల కేంద్రానికి చెందిన కృష్ణలీల కుటుంబ సభ్యులకు రూ.3లక్షలు, మద్దూర్ పట్టణానికి చెందిన బషీర్ కుటుంబ సభ్యులకు రూ.3లక్షల 75వేలు, మహిపాల్ కుటుంబ సభ్యులకు రూ.5లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బొంరాస్‌పేట్ మండల అధ్యక్షుడు నర్సిములుగౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాంచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పరిగి నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్ననాయకులు

# పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి

## పరిగి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూమన్న గారి పరశురాం రెడ్డి



పరిగి మేజర్ న్యూస్ (జనవరి 11): పరిగి నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న నాయకులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి అని పరిగి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూమన్న గారి పరశురాం రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పరిగి నియోజకవర్గం లోని పూడూరు మండలం దామగుండం అటవీ ప్రాంతంలో నేవీ రాడారు ఏర్పాటుతో పరిగి ప్రాంతం అభివృద్ధితోపాటు స్థానికులకు ఉద్యోగ విద్య అవకాశాలు లభిస్తాయనే ఉద్దేశంతో నేవీ రాడారు స్టేషన్ ఏర్పాటుకు కృషి చేస్తున్న పరిగి ఎమ్మెల్యే గౌరవనీయులు డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డికి పరిగి నియోజకవర్గ ప్రజలు అండగా ఉంటారని తెలిపారు. ఫ్రీక్వెన్సీ రాడార్ స్టేషన్ పనులు ఫిబ్రవరి నెలలో ప్రారంభించడానికి నేవీ అధికారులతో కలసి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పనులు వేగవంతం చేయడానికి కృషి చేశారని గుర్తు చేశారు. ఈ ప్రాజెక్టు పూర్తి చేయబడితే జాతీయస్థాయిలో పరిగి నియోజకవర్గానికి మంచి గుర్తింపు వస్తుందన్నారు. వికారాబాద్-కృష్ణ పరిగి మీదుగా రైల్వే మార్గం ఏర్పాటు కోసం. 2011 సంవత్సరం నుంచి పరిగి ఎమ్మెల్యే గౌరవనీయులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి కృషి చేయడం వల్ల ఇప్పుడు మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి చొరవతో రైల్వే లైన్ సర్వే కోసం 18 కోట్ల రూపాయలు ముఖ్యమంత్రి చే మంజూరు చేయించి పనులు వేగవంతం చేయడానికి నిరంతరంగా కృషి చేస్తున్న పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి అని కొనియాడారు. పరిగి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి సంక్షేమం దిశలో తీసుకపోతున్న మన పరిగి ప్రాంత రూపు రేఖలు మార్చేస్తున్న బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి జననేత విద్యా ఆరోగ్య ప్రదాత రామ్మోహన్ రెడ్డికి పరిగి మండల కాంగ్రెస్ పార్టీ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

# పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో పూజలు



బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (జనవరి 11): బొంరాస్‌పేట్ మండల పరిధిలోని తుంకిమెట్ల గ్రామంలో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం 7వ వార్షికోత్సవం సందర్భంగా విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో హోమం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తుంకిమెట్ల భజనమండలి సభ్యులు మేళాతాళాలు, సంగీతా వాయిద్యాలు వాయిస్తూ భజన కీర్తనలను ఆలపించారు. భజన కార్యక్రమం నర్సింహాచారి ఆధ్వర్యంలో కొనసాగింది. ఈ కార్యక్రమంలో గుండుగారి శివకుమార్, ఎం.వెంకటయ్య, కే.వెంకటయ్య, టి.వెంకట్రామచారి, బ్రహ్మచారి, మోనాచారి, రామాచారి, ఆనంద్‌చారి, శ్రీశైలం, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగంలో పని చేసే అధికారులుచురుకుగా, సమయస్ఫూర్తితో, ముందు చూపుతో పని చేయాలి

## జిల్లా ఎస్పీ నంద్యాల కోటి రెడ్డి



**సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ కోటిరెడ్డి.**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జనవరి11):ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగంలో పని చేసే అధికారులు చురుకుగా, సమయస్ఫూర్తితో, ముందు చూపుతో పని చేయాలని జిల్లా ఎస్పీ నంద్యాల కోటి రెడ్డి సూచించారు.గురువారం ఆయన సంవత్సర సమీక్షా లో భాగంగా జిల్లా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కోర్ టీం (ఐటిసిటి) అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పోలీస్ శాఖలో ఐటిసిటి ముఖ్య విభాగమని తెలిపారు.పోలీస్ డిపార్ట్మెంట్ కు సంబందించిన అన్నిరకాల ఆన్లైన్ కి సంబందించిన పని ఐటిసిటి నుండే జరుగుతుందని తెలిపారు.ఆన్లైన్ లో డాటా ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలని ఆయన సూచించారు.జిల్లాలో ఉన్నటువంటి ప్రతి వర్టికల్ పైన అవగాహన కలిగి ఉండి పోలీస్ స్టేషన్ లలోని వర్టికల్ అధికారులకు ఆన్లైన్ మీటింగ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా లో సైబర్ క్రైం పైన వచ్చే పిర్యాదులపైన వెంటనే సైబర్ క్రైం పోర్టల్ లో అప్లోడ్ చేయించాలని తెలిపారు.ఆన్లైన్ కి సంబందించిన ఎలాంటి పనిని పెండింగ్ లో పెట్టవద్దన్నారు. సోషల్ మీడియాలో శాంతి భద్రతలకు విఘతం కలిగించే పోస్టల పైన ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. పోలీస్ స్టేషన్‌లలో జరిగిన కేసుల చేదనలో ఐటిసిటి నుండి అన్ని విధాలుగా సహకరించాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ యు.రవీందర్ రెడ్డి,ఐటిసిటి సీఐ రవి కుమార్,ఎస్ఐలు శైలజ, రాధికలు, హెడ్ కానిస్టేబుల్ కేశవులు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పండక్కి ఊరెళ్తున్నారా.. అయితే జాగ్రత్త

## కరణ్ కోట్ ఎస్ఐ మధుసూదనారెడ్డి



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (జనవరి 11): కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ కంపెనీలలో విధులు నిర్వహిస్తున్న, ఉద్యోగులు, కరన్ కోట్ పరిధిలోని ప్రజలు, తస్మాత్ జాగ్రత్తలు తీసుకోవాలని కరణ్ కోట్ ఈఎస్ఐ మధుసూదనారెడ్డి పలు సూచనలు చేస్తున్నారు. ఊరెళ్లి అజాగ్రత్తగా ఉండరాదని, ఇంట్లో విలువైన వస్తువులు ఉంటే వాటిని తీసుకెళ్లాలని లేదా బ్యాంకుల్లో నగదు, బంగారం పెట్టుకోవాలని సూచించారు. ఇంటి ముందు చెత్త, పాల ప్యాకెట్లు, వార్తాపత్రికలు, కొంతమంది నేరస్థులు వాటిని గమనించి నేరాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. పోలీసులకు ముందుగానే మీరు ఉండమని సమాచారం ఇవ్వాలన్నారు. తలుపులు లాక్ చేయబడినందున అపరిచితులకు కనిపించకుండా, లాక్ చేయబడిన తలుపులను కర్టెన్లతో కప్పండి. బయటికి వెళ్లేటప్పుడు ఇంట్లో కొన్ని, బయట కొన్ని లైట్లు ఉంచడం మంచిది. మీరు లేనప్పుడు మీ ఇంటిని చూసుకోమని మీ విశ్వసనీయ పక్కింటి వారికి తెలియజేయడం మంచిదన్నారు.

# చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు

## డిఎస్‌పి శేఖర్ గౌడ్ వెల్లడి



తాండూరు మేజర్ న్యూస్ (జనవరి 11): చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు ఎవరైనా పాల్పడితే చర్యలు తీవ్రంగా ఉంటాయని తాండూరు డీఎస్పి శేఖర్ గౌడ్ పేర్కొన్నారు. తాండూరు పట్టణంలోని గొల్ల చెరువు ప్రాంతంలో గురువారం నాడు కార్డాన్ సర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చట్టానికి అందరూ సమానమే అని ఎవరైనా చట్టానికి విరుద్ధంగా ప్రవర్తిస్తే చర్యలు తీసుకుంటామనిచెప్పారు. బాల్య వివాహాలు, సైబర్ నేరాలు, ఇవ్ టిసింగ్ తదితర అంశాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్డాన్ సర్చ్ లో దాదాపుగా వంద పది వాహనాలను చెక్ చేసి ఎలాంటి పాత్రలు లేని 15వాహనాలను సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాండూరు టౌన్, రూరల్ సిఐ లు రాజేందర్ రెడ్డి, రాంబాబుతో పాటు వివిధ పోలీస్ స్టేషన్‌ల ఎస్ఐలు అరవింద్, వేణుగోపాల్ గౌడ్, కా షినత్, మధుసూదన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు



# విశ్వకర్మ మండల నూతన కమిటీ ఎన్నిక



కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 11): విశ్వకర్మ కొడంగల్ మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. గురువారం స్థానిక మహాదేవ శివాలయం ఆవరణలో విశ్వకర్మ నియోజకవర్గ ఇంచార్జ్ రాఘవేందర్ చారి, అధికార ప్రతినిధి రవీంద్ర చారి, కార్యదర్శి మల్లికార్జున్ చారి, వెంకట్ రాములు చారి, ప్రసాద్ చారి, రాజు చారి, గోవింద చారి, బ్రహ్మయ్య చారి, ప్రవీణ్ చారి, వెంకటయ్య, నవీన్ చారి, నాగభూషణం ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా దశరత్ చారి, ప్రధాన కార్యదర్శిగా నారాయణ చారి, కోశాధికారిగా కమ్మరి శ్రీనివాస్ చారి, ఉపాధ్యక్షుడిగా వడ్ల మల్లేశం చారి, సహాయ కార్యదర్శిగా వేణుగోపాల చారిని ఎన్నుకున్నట్లు తెలిపారు.

## పిఆర్టీయు జిల్లా క్యాలండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం.

యాలాల్, మేజర్ న్యూస్ (జనవరి 11): యాలాల మండలం: పరిధిలోని గురువారం జుంటుపల్లి ప్రాథమిక పాఠశాల జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో పిఆర్టీయు జిల్లా క్యాలండర్ ఆవిష్కరణ చేశారు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పిఆర్టియు సంఘం ఎల్లవేళలలో ముందు ఉంటుంది అన్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి,కార్యదర్శి యాదయ్య గౌడ్ మాటాడుతూ... ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న సంఘం పిఆర్టియు అన్నారు. నూతన తెలంగాణ ప్రభుత్వం ఉపాధ్యాయులకు సకాలంలో వేతనాలు బదిలీలు పదోన్నతులు చేపడతామని ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేశారు. పాఠశాలలో విద్య వాలంటీలను ఏర్పాటు చేసి పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత లేకుండా చూస్తామని ఆయా పాఠశాలలో పరిశుద్ధ కార్మికులను నియమిస్తామంటూ ప్రభుత్వం ప్రకటించడంపై సంతోష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్టీయు టీఎస్ యాలాల మండల అసోసియేట్ అధ్యక్షులు వై పరమేష్, పిఆర్టీయూ సంఘం నాయకులు జుంటుపల్లి ప్రధానోపాధ్యాయుడు సతీష్, గోవింద్ ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌టీయు దోమ మండల శాఖ క్యాలండర్ ఆవిష్కరణ



దోమ, మేజర్ న్యూస్ (జనవరి 11): దోమ ఉన్నత పాఠశాల బాయ్స్ స్కూల్ గ్రౌండ్ లో పి ఆర్ టీ యు టీ ఏస్ దోమ మండల శాఖ క్యాలండర్ ను పరిగి ఎమ్మెల్యే టీ. రాంమోహన్ రెడ్డి సమక్షంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి. అమర్నాథ్ మండల అధ్యక్షులు ఆర్. కేశవులు మాట్లాడుతూ... సీపీఎస్ రద్దు పరిచి ఒపీఎస్ ను అమలు చేయాలన్నారు. 17 జిఓ ద్వారా నష్టపోయిన ఉపాధ్యాయులు సమస్యల ను పరిష్కరించాలన్నారు. ప్రమోషన్‌తో కూడిన బదిలీలు చేపట్టాలని తెలిపారు. పెండింగ్ బిల్స్ క్లియర్ చేయాలన్నారు. పిఆర్‌సిని అమలు పర్చాలని ఎమ్మెల్యే కి విన్నవించారు.
ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎం. హరిచంద్రరాష్ట్ర బాద్యులు జి. గోపాల్, కె. లల్యానాయక్, సి. కృష్ణయ్య, ఇ. వెం కట్,రాములు, మండల ప్రధానకార్యదర్శి కె. ప్రభాకర్ రెడ్డి జిల్లా బాద్యులు, వేణుగోపాల్, వెంకట య్య, శివశంకర్, చంద్రశేఖర్ రెడ్డి, భీమ్యానాయక్, వెంకట్ చారి, ప్రకాష్ మండల బాద్యులు పి స్వాతి, సంధ్యారాణి, కృష్ణవేణి, నీల్ సింగ్, శ్రీనివాస్, యాద గిరి గౌడ్, వీరప్ప, అనంతయ్య, సతీష్, ఖదీర్, సాయి లయ్య, సూర్య, చైతన్య,ఇలియాజ్, శ్రీనివాస్ రావ్, ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

### వికారాబాద్‌లో నేటి నుంచి బుకింగ్ ప్రకారం

## ఇళ్ల వద్దకు గ్యాస్ సిలిండర్ల పంపిణీ

- వినియోగదారులు ఆందోళన చెందవద్దు
- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ వెల్లడి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(జనవరి11): వికారాబాద్ గ్యాస్ వినియోగదారులకు నేటి నుండి బుకింగ్ ప్రకారం తమ ఇంటి వద్దకే గ్యాస్ సిలిండర్లు సరఫరా చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.వికారాబాద్ పట్టణంలో గత రెండు రోజులుగా గ్యాస్ కొరత ఉందని స్థానిక అంబిక గ్యాస్ ఏజెన్సీ వద్ద చాలా మంది వినియోగదారులు క్యూ కడుతున్నారని తెలుసుకొని సంబంధిత హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీ సేల్స్ అధికారితో ఆయన సంప్రదించారు. గ్యాస్ ప్లాంట్ లో సాంకేతిక సమస్యల వల్ల తాత్కాలిక అంతరాయం ఏర్పడిందని నేటి నుండి యధావిధిగా బుకింగ్ ప్రకారం వినియోగదారులకు గ్యాస్ ను వారి ఇంటి వద్ద అందించడం జరుగుతుందన్నారు. ఇట్టి విషయంలో ప్రజలు ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని, అందరు సహకరించాలని ఆయన ఒక ప్రకటనలో తెలియజేశారు.

## కల్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను అందజేసిన పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి



చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి

దోమ,మేజర్ న్యూస్ (జనవరి 11): దోమ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోగురువారం మండల అధ్యక్షురాలు పట్లోళ్ల అనసూయ అధ్యక్షతన పరిగి శాశనసభ్యులు తమన్నగారి రాం మోహన్ రెడ్డి లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... దోమ మండల పరిధిలో అరవై ఎనిమిది మంది లబ్ధిదారులకు గాను అరవై ఎనిమిది లక్షల ఏడు వేయిల ఎనిమిది వందల యేనభై ఎమినిది రూపాయలు అందజేయడం జరుగుతుందన్నారు. అదేవిదంగా ప్రతి నిరుపేద కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తుందని, ఎవరు కూడా నిరాశ పడరాదనీ, పరిగి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చెందేలా కృషిచేస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఎంపిటిసిలు, విజయ, అనిత, రాములు, సర్పంచులు పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి,వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు,లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

### కృషి విజ్ఞాన కేంద్రానికి

## 50 ఎకరాల స్థలం కేటాయించండి

### జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డిని కోరిన శాస్త్రవేత్తలు



జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డిని కలిసిన కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జనవరి11):వికారాబాద్ జిల్లాలో కొత్త కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటుకు గురువారం శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయానికి 50 ఎకరాల ప్రభుత్వ భూమిని ఉచితంగా కేటాయించాలని కోరుతూ హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లోని హార్టికల్చర్ కాలేజ్ అసోసియేట్ డీన్ డాక్టర్ చీనా నాయక్, హార్టికల్చర్ యూనివర్సిటీ డైరెక్టర్ డాక్టర్ కిరణ్ కుమార్‌తో పాటు జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి చక్రపాణి వికారాబాద్ జిల్లా జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి కోరారు.తెలంగాణ రాష్ట్రానికి 15 కృషి విజ్ఞాన కేంద్రాలను కేటాయించడం జరిగిందని, ఇందులో భాగంగా వికారాబాద్ జిల్లాలో కృషి విజ్ఞాన కేంద్రం కేటాయింపుకై జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డిని కలిసి కోరగా అయన సానుకూలంగా స్పందించి కొడంగల్ నియోజకవర్గంలో భూమిని కేటాయిస్తామని అన్నారు.

## పేకాట శిబిరంపై పోలీసుల దాడి

- రూ.2,32,210 నగదు స్వాధీనం,కారు సీజ్
- 11 మొబైల్ ఫోన్లు స్వాధీనం
- 11 మందిపై కేసు నమోదు



పోలీసులు దాడి చేసిన పేకాట శిబిరం.

మర్పల్లి,మేజర్‌న్యూస్(జనవరి11): వికారాబాద్ జిల్లా ఎస్పీ కోటిరెడ్డి ఆదేశాల మేరకు మర్పల్లి మండలం కొంశెట్టిపల్లి గ్రామ సమీపంలో గల ఫామ్ హౌస్ లో నమ్మదగిన సమాచారం మేరకు జిల్లా టాస్కోర్స్ ఇంచార్జి ప్రశాంత్ వర్ధన్, అతని సిబ్బంది, మర్పల్లి ఎస్సై శ్రీధర్ రెడ్డి వారి యొక్క సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించగా సుమారు 11 మంది పేకాట ఆడుతూ పట్టుబడ్డారు. వారి వద్ద నుండి సుమారు 2,32,270/- రూపాయల నగదుతో పాటు 11 మొబైల్ ఫోన్లు, ఒక కారు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం 11 మంది పై మర్పల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### ఎలక్ట్రీ సిటీ ఎంప్లాయిస్ యూనియన్1104

## నూతన డైరీ ఆవిష్కరణ

### విద్యుత్ శాఖ అధికారి వినోద్ కుమార్



మోమిన్‌పేట్, మేజర్ న్యూస్ (జనవరి 11): ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ 1104 నూతన డైరీ మోమిన్ పెట్ విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏఈ వినోద్ కుమార్ రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్. కె కిరణ్ కుమార్‌తో కలిసి విద్యుత్ శాఖ ఉద్యోగులు యూనియన్ నూతన డైరీ1104 ఆవిష్కరించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యుత్ సమస్య ముఖ్యమైందన్నారు. ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తెచ్చి ఎప్పటికప్పుడు సమస్యకు పరిష్కరించి కృషి చేయాలన్నరు. ఈ కార్యక్రమంలో మోమిన్ పెట్ సెక్షన్ అధ్యక్షులు మాణిక్యం, సిబ్బంది జైపాల్ శంషాద్దీన్ ప్రసాద్ శివకుమార్ రవి తదితరులు పాల్గొన్నారు.



కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 11):
వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్ఐ భరత్ రెడ్డి అన్నారు. గురువారం కొడంగల్ పోలీస్ స్టేషన్ ముందు ఏఎస్ఐలు బాలకిషన్ నాయక్, ఎల్లప్ప, హెడ్ కానిస్టేబుల్ శివరాములు గౌడ్ వాహనాల తనిఖీ నిర్వహించారు. వాహనాలపై ఉన్న పెండింగ్ చలాన్లు చెల్లించాలని సూచించారు. ప్రభుత్వం పెండింగ్ చలాన్లకు రాయితీ ప్రకటించడంతో గడువులోపు చెల్లించాలని సూచించారు.